ఆహ్వానం

శ్రీ వేంకట సీతారామ పిక్చర్ ప్యాలెస్, పొన్నూరు

నేడే ప్రారంభం

(తి॥ 10-3-88 గురువారము ఉ. 9,26 ని॥లకు)

రాఖీ

జయప్రద నటించిన గొప్ప తెలుగు చిత్రం

ANDHRA PATRIKA

Regd. NO. H/HD. 231

ఉదయం

+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు గురువారం 10-3-88 సంపుటం : 74 సంచిక : 339 పుటలు : 8 వెల : 90 పైసలు

సర్వరోగ నివారిణి అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్ బామ్

ప్రణాళికేతర ఖర్చులో రు. 150 కోట్లు కోత : ఉపసంఘం సిఫారసు

ఏం. వి. రత్నం

హైదరాబాద్, మార్చి 9:

1988-89 సంవత్సరంలో ప్రణాళికేతర వ్యయాన్ని రూ. 150 కోట్ల వరకు తగ్గించేందుకు మంత్రి వర్గ ఉప సంఘం ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నట్లు తెలిసింది.

ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించడానికి సూచనలు చేసేందుకు నియమింపబడిన మంత్రివర్గ ఉపసంఘం రేపు ఉదయం 11-30 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకు తన నివేదికను సమర్పిస్తుంది.

1987 - 88వ సంవత్సరంలో ప్రణాళికేతర వ్యయం రు.3200 కోట్ల వరకు అయింది. ఈ బడ్జెను తగ్గించడానికి రోడ్ల భవనాల శాఖ మంత్రి శ్రీకుందూరు జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన ముఖ్యమంత్రి ఒక ఉప సంఘాన్ని నియమించాడు.

ఈ ఉప సంఘంలో వారి నీటి పారుదల శాఖామంత్రి శ్రీ కె. కృష్ణమూర్తి, సహకార శాఖామంత్రి శ్రీ ఎస్. యతిరాజారావు, అటవీ శాఖ మంత్రి శ్రీగాలి ముద్దుకృష్ణమనాయుడు, వాణిజ్య పన్నుల శాఖామంత్రి శ్రీ వి. అశోక్ గజపతిరాజు ఉన్నారు.

ఈ ఉప సంఘం ఈ నెల 2వ తేదీ నుండి బుధవారం వరకు 13 సమావేశాలు జరిపింది. మంత్రులు ఉన్నతాధికారులతో చర్చించి ఆయా శాఖలలో ప్రణాళికేతర వ్యయాన్ని సమీక్షించి ఈ వ్యయాన్ని ఇంకా తగ్గించడానికి గల అవకాశాలను పరిశీలించింది.

ప్రతిశాఖలో జరుగుతున్న ప్రణాళికేతర వ్యయంలో కనీసం పదిశాతమైనా తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే కొన్నిశాఖలలో అంత ఎత్తున ఈ బడ్జెట్ తగ్గించే అవకాశంలేదు.

ఒక్కొక్క మంత్రికి ప్రస్తుతం 3 పెట్రోల్బంకులు ఎస్.టి.డి. సౌకర్యం ఉంది. ఇకముందు మంత్రి ఆఫీసులో గానీ, లేదా ఇంట్లోగాని ఒకే టెలిఫోన్‌కు ఎస్.టి.డి. సౌకర్యం కల్పించాలని ఈ ఉపసంఘం ప్రభుత్వానికి సూచించవచ్చు.

ప్రభుత్వ వాహనాల వాడకాన్ని క్రమబద్ధం చేయడం ద్వారా ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గిస్తాడు.

కొన్నిశాఖలలో కొత్తగా సిబ్బంది నియామకాలను నిలుపుచేయాలని ఈ సంఘం ప్రభుత్వానికి చేసే సూచనలలో మరొకటి!

ప్రభుత్వ కార్యాలయాలకు అద్దెకిచ్చియుంచే వసతులో రాజధాని నగరంలోను జిల్లాలలోను రోజు భవనాల శాఖ ఒకే రేటును నిర్ణయిస్తోంది. ఇక ముందు జిల్లాలలో ప్రభుత్వ కార్యాలయాలకై కెండట్లు కిరాయి తక్కువ ధర చెప్పిన కెండట దాన్ని భవనంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

ఒక్కొక్క శాఖలో ప్రణాళికేతర వ్యయం 10 శాతం తగ్గిస్తే రు. 350 కోట్లు అదా చేయవచ్చు అయితే కొన్ని శాఖలలో ఇది సాధ్యంకాదు గనుక మొదటి దశలో రు. 150 కోట్ల వరకు తగ్గించే చర్యలను వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ప్రభుత్వం అమలు చేస్తుంది.

జనతాను వీడిస్తున్న సరికొత్త "తల"నొప్పి

న్యూఢిల్లీ, మార్చి 9:

జనతాపార్టీ అధ్యక్ష పదవి నుంచి శ్రీ చంద్రశేఖర్ తప్పుకోవడం, ఇప్పటి వరకు లోక్‌దళ్-ఎ అధినేతగా ఉన్న శ్రీ అజిత్‌సింగ్‌ను తనస్థానంలో నియమించడం-దేశ వ్యాప్తంగా పార్టీలో సంచలనం రేకెత్తించింది.

ఈ నియామకం జరిగిన తీరుపట్ల కొందరు జనతా నాయకులు తీవ్ర అసంతృప్తి తెలియచేస్తున్నారు. పార్టీ జాతీయ కార్యవర్గం అనుమతి లేకుండా జరిగిన ఈ నియామకం చెల్లదని కొందరంటుండగా జనతా-లోక్‌దళ్ (ఎ)ల విలీనం అని దీనిని అభివర్ణించడం కంటే, దురాక్రమణగా చెప్పుకోవచ్చని మరి కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

పార్టీకి చెందిన ఒరిస్సా విభాగం చేసిన విమర్శలనే ప్రాతిపదికగా తీసుకుంటే, కేవలం పార్టీ అధ్యక్ష పదవికి కొత్తగా జరిగిన నియామకంపట్లనేకాక ఈ రెండు పార్టీల విలీనంపట్లకూడా వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు భావించాల్సి వస్తున్నది.

మళ్లీన్ ప్రతిపక్ష పార్టీలను ముఖ్యంగా లోక్‌దళ్-బి వంటి వాటిని చీలికలుకోవడానికి ప్రయత్నించవలసిందిగా జనతాపార్టీ ఒరిస్సా శాఖ శ్రీచంద్రశేఖర్‌కు కోరింది. అలాగే జనతా పార్టీ వంటి ఒక జాతీయపార్టీ జాతీయ స్థాయి నాయకుని చేతిలో ఉండాలని ఆ నాయకుడు సమర్థుడై, అందరికీ ఆమోదయోగ్యుడై ఉండాలని కూడా ఈ శాఖ శ్రీ చంద్రశేఖర్‌కు సూచించింది.

అంటే శ్రీ చంద్రశేఖర్ వారసునిగా వచ్చిన నాయకుడు అందరికీ ఆమోదయోగ్యుడు లేడని ఈ శాఖవారు స్పష్టంగా తెలియచేశారు. శ్రీ అజిత్ సింగ్ నియామకంపట్ల ఛిర్లీకి చెందిన జనతా విభాగం కూడా ఇలాగే ప్రతిస్పందించింది.

లోక్‌దళ్-ఎ, జనతా పార్టీల విలీనానికి జనతాపార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోదం తెలిసిన విషయం వాస్తవమే అయినప్పటికీ, ఈ విషయంలో నిర్ణయాధికారం బోర్డుకు లేదు. అందువల్ల తుది నిర్ణయం తీసుకునేందుకు పార్టీ జాతీయ కార్యవర్గం సమావేశం కానున్నది.

శ్రీ అజిత్ నియామకం పట్ల కర్నాటకకు చెందిన జనతాపార్టీ విభాగం కూడా నిప్పులు కక్కుతున్నది. పార్టీ అధ్యక్ష స్థానాన్ని భర్తీచేసే విషయం జాతీయకార్యవర్గమే పరిశీలించాలని ఈ విభాగం పార్టీ అధ్యక్షునికి గుర్తుచేసింది. ఈ కొత్త నియామకం మాకు మింగుడుపడడం లేదు" అని పార్టీ ఎం.పి. ఒకరు వ్యాఖ్యానించాడు.

పార్టీలో జరుగుతున్న "నియామకాల" పట్ల తాను తీవ్రంగా కలతచెందానని, జాతీయ కార్యవర్గ అత్యవసర సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని శ్రీ బిజూ పట్నాయక్ కూడా పార్టీ అధ్యక్షుడికి ఒక సందేశం పంపాడు.

జనతాపార్టీ నిబంధనావళి ప్రకారం చూసిన కార్యనిర్వాహక అధ్యక్షుడినియామకానికి అసలు అవకాశమే లేదుగదా అని కొందరు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ఒకవేళ పార్టీ నాయకత్వాన్ని శ్రీ అజిత్‌సింగ్‌కు కట్టబెట్టాలనేదే శ్రీ చంద్రశేఖర్ దృఢసంకల్పమయితే, మేలో పార్టీ ఎన్నికలు జరిగేదాకా వేచి ఉండవలసిందని జనతా పార్లమెంటుసభ్యులు వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రాణాలతోనిన పరధ్యానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 9

ఎండవేడిమిని తట్టుకోలేక లారీ క్రింద గల నీడలో పడుకొన్న ఆ లారీ క్లీనర్ బుధవారం ఉప్పల్‌లో అదేలారీ కిందపడి దుర్మరణం చెందాడు.

పోస్టల్ జీవిత భీమా: పునరాలోచన

న్యూఢిల్లీ, మార్చి 9:

పోస్టల్ జీవిత భీమా తాలుకు వాయిదాలను నేడుగా ఉద్యోగులు జీతాలు నుండి మినహాయించుకునే పద్ధతి పునరాలోచిస్తున్నట్లు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ వసంతసాఠే లోక్‌సభకు తెలియచేశారు.

శ్రీ ఎన్. కృష్ణయ్యంగార్ జరిపిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ "87 ఎప్రిల్ తరువాత ప్రవేశపెట్టిన పథకాలకు యీ సౌకర్యం కల్పించడం జరిగింది. కొన్ని రాష్ట్రాలు కోరిక మేరకే యీ పద్ధతి తీసుకున్నామని ఆయన తెలిపాడు.

"ప్రస్తుత పరిస్థితి నేను మొత్తంగా మీకు తెలియచేస్తున్నాను. ఉద్యోగులు మరింత సహాయపడే ఏ పథకాన్నయినా నేను అభ్యర్థిస్తానని" ఆయన ప్రకటించాడు.

దేశంలో బాగా తర్పత్తులు నానాటికి పెరుగుతున్నాయి! 'పెన్షనైర్స్' మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ రాజకీయకు తెలియచేశారు. 1984-85 సవరణకాలంలో రూ. 157-62 కోట్లు తర్పత్తుల ద్వారా లభించగా 86-87 నాటికి రూ. 218.06 కోట్లకు పెరిగాయని ఆయన తెలిపాడు.

ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతి విధానాన్ని మార్చవలసిన అవసరంలేదని, యీ విభాగం పద్ధ పరిశ్రమలలోని అన్ని రంగాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకునే రూపొందించామని ఆయన తెలిపాడు.

కిరోసిన్ బ్లాక్‌మార్కెట్: పెట్రోల్‌లో కల్తీకి భారీగా వినియోగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 9:

రాష్ట్రంలో ఏర్పడిన కిరోసిన్ కొరతను అవకాశంగా తీసుకొని స్వలాభానికి ప్రయత్నించే వ్యాపారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొంటుందని పౌర సరఫరాల శాఖామంత్రి శ్రీ ముక్తా గోపాలకృష్ణ హెచ్చరించాడు.

రాష్ట్రంలో విద్యుత్‌కోతవల్ల ముఖ్యంగా గ్రామాలలో కిరోసిన్ వాడకం బాగా పెరిగిందనీ, అదీగాక పెట్రోలుధర పెరగడంతో కొందరు డీలర్లు పెట్రోలు, డీసెల్ ఆయిల్‌లో కిరోసిన్‌ను కల్తీచేస్తున్న దృష్ట్యా కిరోసిన్ కొరత ఏర్పడిందని మంత్రి చెప్పాడు.

అందువల్ల జూలై వరకు రాష్ట్రానికి నెలకు 20వేల కిలోలీటర్ల కిరోసిన్‌ను అదనంగా కేటాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపాడు. ప్రస్తుతం నెలకు 40వేల కిలోలీటర్ల కిరోసిన్ రాష్ట్రానికి సప్లై అవుతోంది.

రాష్ట్రానికి కిరోసిన్ కోటాను పెంచవలసిందిగా గతంలోనే ఒకసారి ప్రభుత్వం కేంద్రాన్ని కోరగా, నిర్దిష్టమైన పరిస్థితులు, కారణాలు ఉంటే తప్ప పెంచలేమని కేంద్రం తెలిపిందనీ, రాష్ట్రంలో విద్యుత్‌కోతవల్ల కిరోసిన్ వాడకం పెరిగిందనీ, ప్రభుత్వం కేంద్రానికి తెలియచేసిందనీ మంత్రి చెప్పాడు.

కిరోసిన్ కొరత దృష్ట్యా కడ్డీలు తదితర ప్రాంతాలలో లీటరు రు. 6లకు విక్రయిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందుతున్నట్లు మంత్రి చెప్పాడు.

1987 డిసెంబర్, ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి మాసాలలో పౌర సరఫరాల శాఖ బ్లాక్‌మార్కెట్ చేస్తున్న పెట్రోలు, గాస్‌డీలర్లపై దాడులు జరిపి, 8మందిని అరెస్టుచేసి, రు.4.83 లక్షల విలువ గల సిలిండర్లను పట్టుకొన్నట్లు శ్రీ గోపాలకృష్ణ బుధవారం సచివాలయంలో పత్రికలవారికి చెప్పాడు.

నిఘా విభాగం గత సెప్టెంబరినుండి జనవరి వరకు దాడులు జరిపి, 91 మందిని అరెస్ట్ చేసి, రు. 33 లక్షల విలువ గల కిరోసిన్, పెట్రోలును స్వాధీనం చేసుకొన్నట్లు ఆయన చెప్పాడు. ఈ సందర్భంగా 121 కేసులు నమోదు చేశాడు.

పంట గాస్ బోగస్ వినియోగదారుల ఏరివేత?

రాష్ట్రంలో మొత్తం 11 లక్షల 58 వేల మంది వంట గాస్ కనెక్షన్లు కలిగి ఉండగా, అక్కడక్కడ జరిపిన సర్వేలో 10 శాతం బోగస్ వినియోగదారులు ఉన్నట్లు మంత్రి తెలిపాడు.

బోగస్ వినియోగదారులను ఏరివేసేందుకు మేనెల నుండి ఇంటింటికి వెళ్ళి తనిఖీచేసే కార్యక్రమం చేపట్టవలసిందిగా జిల్లాకలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన చెప్పాడు. ఈ తనిఖీలో బయల్పడిన బోగస్ వినియోగదారులపైన, అందుకు కారణభూతులైన ఏజెంట్లపైన కఠినచర్యలు తీసుకొంటామని మంత్రి హెచ్చరించాడు.

ఈ లోగా తమ తప్పును తెలుసుకొని స్వచ్ఛందంగా వెల్లడిచేస్తే వారిపై ఎటువంటి చర్య తీసుకోకుండా ఆయన హామీ ఇచ్చాడు.

గృహ అవసరాలకు ఇచ్చే సిలిండర్లను హోటళ్ళు, పరిశ్రమలకు కొందరు హెచ్చు ధరకు అమ్ముకుంటున్నట్లు మంత్రి చెప్పాడు.

అంటనగరంలో ముగ్గురు, నలుగురు డీలర్లుమినహా మిగతా గాస్‌డీలర్లనుండి వినియోగదారులకు గాస్‌సిలిండర్లు 3 రోజులోనే సప్లైచేస్తున్నట్లు ఆయిల్ కంపెనీలు ప్రభుత్వానికి తెలుపుతున్నాయనీ, ఈ విషయంలో ఏమైనాజాప్యం జరిగితే వినియోగదారులు ప్రధాన లేఖ మేనేజర్ అధికారికి ఫిర్యాదుచేయవచ్చునని మంత్రి చెప్పాడు.

బందిపోట్లపై ఎస్.ఐ.కాల్పులు

హైదరాబాద్, మార్చి 9

నిజామాబాద్ జిల్లాలోని నీలకొండ, దుర్కి గ్రామాలపై ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి మద్దతుపై జరిపిన ఒక ఇన్‌స్పెక్టర్ రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు తెలిపింది.

కానిస్టేబుల్‌లో కలిసి నీలకొండ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ స్కూటర్‌పై వెళుతుండగా బందిపోటుదొంగలు ముగ్గురిని కర్రలతో అటకాయించి వట్టి ఇళ్ళకేసి ఆలస్యంగా అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

వెంటనే ఎస్.ఐ తనవద్దనున్న రివాల్వర్‌తీసి కాల్పులు జరపడంతో వారు దగ్గర్లోని అడవుల్లోకి పారిపోయినట్లు తెలిసింది.

అయితే ఈ విషయం తెలిసిన ఉన్నతాధికారులు ఆదిలాబాద్ ఇన్స్పెక్టర్ శ్రీ మహేశ్ యాదవ్‌ను సస్పెండ్ చేశారని తెలుస్తోంది.

పెషావర్‌లో బాంబు పేలుడు

ఇస్లామాబాద్, మార్చి 9:

పెషావర్‌లో మంగళవారంనాడు ఒక మార్కెట్‌లో జైంబాంబు పేలి గా నాలుగు దుకాణాలు ధ్వంసమయ్యాయి. అయితే ఎవరికి ప్రాణనష్టం కలగలేదు.

వెంకటరెడ్డి, సరోజినీపుల్లారెడ్డి రాజీనామా చేయడం మంచిది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 9:

రంగారెడ్డిజిల్లా ప్రజాపరిషత్ అధ్యక్ష ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి పరాజయం పొందినందుకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. వెంకటరెడ్డి జిల్లా ఇన్‌చార్జి అయిన ఎ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి సరోజినీపుల్లారెడ్డి తమ పదవులకు రాజీనామా ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీఎం. కేశవంకరగౌడ్ డిమాండ్‌చేశారు.

జిల్లాలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ అభ్యర్థులను ఎంపిక చేయడంలో శ్రీ వెంకటరెడ్డి, శ్రీమతి సరోజినీపుల్లారెడ్డిలకు ఏ.సి.సి. అధ్యక్షుడు శ్రీ వెంగళరావు పూర్తిస్వేచ్ఛ ఇచ్చినప్పటికీ వారు ఇద్దరూ మాజీ మంత్రులుగా, శాసనసభ్యులను సమితి అధ్యక్షులను పార్టీ కార్యకర్తలనుసంప్రదించకుండా తమ ఇష్టానుసారంలభ్యర్థులను ఎంపిక చేశారని శ్రీ గౌడ్ ఆరోపించాడు.

మొయినాబాదు మండల అధ్యక్ష పదవికి శ్రీ సి.హెచ్.రామయ్యను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికచేసి, నామినేషన్ వెయ్యమని, అభిరక్షణలో పొందురంగా నిలిచి అనుకూలంగా శ్రీ రామయ్యను నామినేషన్ ఉపసంహరించుకోమని కోరిన సంఘటనను ఆయన ఉదహరించాడు.

జిల్లాలో కాంగ్రెస్‌వాదులంతా మనోస్థైర్యాన్ని కోల్పోయారని ఆయన చెబుతూ వారిలో నైతికబలం పెంపొందించేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ అవసరమైన చర్యలు తీసుకోవలసిన సమయం ఆసన్నమైందన్నాడు. ఈలోగా నైతిక బాధ్యతవహించి శ్రీ వెంకటరెడ్డి, శ్రీమతి పుల్లారెడ్డి తమ పదవులకు రాజీనామా ఇవ్వాలని ఆయన అన్నాడు.

హైదరాబాదు, మార్చి 9:

హైదరాబాదు మండలంలోని లలితపూర్‌లో నేపాల్ ఆర్మీనిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాలకు కొత్త భవనం నిర్మించటానికి యూరోపియన్ ఆర్థిక సహాయం రు 7.5 కోట్లు సహాయం చేస్తోంది.

భారతబంద్ దురుద్దేశపూరితం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 9:

ఈనెల 15వ తేదీన కాంగ్రెసేతర ప్రతిపక్షాలు భారత్ బంద్‌కు పిలుపు యివ్వడం ప్రజలను పెడమార్గం పట్టించడానికేనని రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు శ్రీ పి. సుధాకరరెడ్డి బుధవారం ఇక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

ప్రతిపక్షాల పిలుపు దురుద్దేశంతో కూడినదనీ, దేశాన్ని ఐదేళ్ళపాలనలోనికి, అరాచకం సృష్టించి అత్యవసర పరిస్థితిని సృష్టించాలని ప్రయత్నిస్తున్నాయనీ, ప్రజలు కాంగ్రెసేతర ప్రతిపక్షాల పోకడల పట్ల అప్రమత్తంగా వుండాలని శ్రీ సుధాకరరెడ్డి తెలిపాడు.

విద్యార్థులు, యువకులు భారత్ బంద్ ప్రతిపాదనను త్రిప్పికొట్టి, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి అండగా వుండాలని ఆయన తెల్పాడు. అవినీతి కుంభకోణాలతో మునిగి తేలుతూ, కోర్టు తీర్పులను వైతం లెక్క పెట్టని తెలుగుదేశం పార్టీ కూడాభారత్‌బంద్‌తో చేయిలు కల్పడం శోచనీయమని శ్రీ సుధాకరరెడ్డి వివరించాడు.

శ్రీ రాజీవ్‌గాంధి నాయకత్వంలో దేశ కీర్తి ప్రతిష్టలు ఇనుమడించడం వల్ల తమ మనుగడకు ప్రమాదం ఏర్పడిందని కాంగ్రెసేతర పక్షాలు బంద్ పిలుపు యిచ్చాయని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ రుద్రరాజు పద్మరాజు, కార్యవర్గ సభ్యుడు శ్రీ సురేష్‌కుమార్ మరో ప్రకటనలో విమర్శించాడు.

రాష్ట్రంలో గత 5ఏళ్ళుగా దుర్భిక్షం నిలయకాండవం చేస్తున్నదని, అటువంటి తరుణంలో భారత్ బంద్ సామాన్యుల ప్రజలను మరింత దెబ్బతీయగలదని వారు పేర్కొన్నారు.

లాసాలో ఆలయంచుట్టూ కర్ఫ్యూ

బీజింగ్, మార్చి 9:

టిబెట్ రాజధాని లాసాలో జోకాంగ్ ఆలయం పరిసరాలలో యించుమించు కర్ఫ్యూ అమలులోవుందని భావించారు. గత శనివారంనాడు రక్తపాతంతో కూడిన అల్లర్లు సంభవించగా ఆలయ ప్రాంతంలో ఎవరూ తిరిగే వీలు లేకుండా పోయిందని పాశ్చాత్య వర్గాలవారు చెప్పారు.

"ఇండ్లలో వున్నవారు అలాగే వుండిపోండి; బయట వున్నవారు బయటనే ఎవరయినా అచట్టు ప్రక్కలకు రావాలంటే ప్రత్యేక పాస్ లు అవసరం" అనే పద్ధతి అమలుచేసినట్లు వారు తెలిపారు.

లాసాలో కొద్దిమంది విదేశీ పర్యాటకులున్నారు. అంతర్జాతీయ హోటళ్ళలో మకాంచేసివున్నారు. వారికి లాసా హోటల్‌లో భోజనం చేసేందుకు మాత్రమే వెళ్ళడానికి అనుమతి నిస్తున్నారు.

వీధులలో కొద్దిమందిపోలీసులు కనిపిస్తున్నారు. ఆలయం చుట్టూ గస్తీ తిరుగుతున్నారు. అక్కడి స్వాతంత్ర్య ప్రదర్శకులు నిరసనలు తెలుపుతూ ప్రదర్శనలు జరుపగా కాల్పులుజరిపగాయి 8 మంది మరణించారు. ఒక పోలీసు, మరణించాడని 300 మంది భద్రతాదళం సభ్యులు గాయపడ్డారని చైనా పత్రికలు ప్రకటించాయి. నిరుడు అక్టోబరులో జరిగిన ప్రదర్శనలలో 13గురు చనిపోయారు. ఆ సందర్భ విదేశీయులను టిబెట్‌కు రానివ్వటంలేదు.

నలుగురు పాశ్చాత్య జర్నలిస్టులను ప్రార్థన ఉత్సవాలు చూసేందుకు అనుమతించడం జరిగింది. ఆ పేదుక చాలా ప్రాముఖ్యం గలది. గత శనివారంతో ముగిసింది.

ఇటీవలి చైనా వ్యతిరేక ప్రదర్శనలలో 300 మంది పోలీసు అధికారులు గాయపడ్డారని చైనా వార్తాసంస్థ తెలిపింది, వారిలో 29గురి పరిస్థితి అందోళనకరంగా వున్నది.

ఆర్‌జువ డ్యూటీలోవుండిన పోలీసు లెవరూ ఆయుధాలు చేతధరించి వుండలేదని సిన్హువా వార్తాసంస్థ తెలిపింది.

టిబెట్ సంఘటనలను అరణ్యం చేయడం చైనాకు ప్రయోజనకరం గాదని దలైలామా హెచ్చరించాడు. ఏమయినా టిబెట్లను హింసాకాండ సాగించరాదని కోరాడు. టిబెట్‌లో మానవహక్కుల పుల్లంఘన గురించిన యదార్థాలు నేకరించడానికి ఒక కమిషన్ పంపాలని టిబెటన్ యువజన కాంగ్రెస్ జెనీవాలోని మానవహక్కుల సంఘాన్ని కోరింది.

అమెరికా కాంగ్రెసు ప్రతినిధి వర్గాన్ని త్వరలో టిబెట్‌కు పంపాలని కూడా సూచించింది. ఈనెల 5వతేదీ జరిగిన ప్రదర్శనలలో విదేశీయులకు ఎట్టి సంబంధంలేదని యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ లాషి పంబోక్ష పునరుద్ఘాటించాడు.

కర్ణాటక కేంద్రంగా తీవ్రవాదుల విజృంభణ

నిజాయితీ వరుసైన మెరిశర్లాటి యువకుల్ని దళాలుగా ఏర్పరచి రహస్య స్థావరాలు అచూకీ కోసం పంపుతున్నాడు జేరే రాష్ట్రాల్లో ఇలాటి అన్వేషణ అప్పుడే మొదలయింది కూడ.

ఆ మధ్య అందిన ఒక సమాచారం ఆధారంగా బెంగళూరులోని ఒక రహస్య స్థావరంపై మన రాష్ట్ర పోలీసులు దాడి జరిపి కొండపల్లి సీతారామయ్యకు ముఖ్యుడుగా పరిగణింపబడుతున్న కొరియర్ లక్ష్మణ్ (ఆంధ్ర భాస్కర్)ను పట్టుకున్నారు. వరంగల్ జిల్లాలోని ఘనపూర్‌కు చెందిన లక్ష్మణ్ కీలకల్ ఇంజనీరింగ్ కాలేజీలో బి.టెక్ పాస్ అయ్యాడు. వరంగల్‌కు చెందిన మరో కొరియర్ రమేష్‌బాబు, కృష్ణాజిల్లాకు చెందిన గప్పి పారిపోయినట్లు తెలిసింది.

ఇదిలా వుండగా మిట్టీ గ్రంథాలయానికి చెందిన పుస్తకాలు పీఠవద్ద దొరకటంతో గెరిల్లా తరహా యుద్ధానికి నీడు సంబంధమున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. వైస్యంలో కూడా వారికి సానుభూతిపరులు వున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

గెరిల్లాయుద్ధం చేసే సమయాన ఎలా జీవించారు? అకలి దప్పుల్ని తట్టుకోవటానికి దుంపలు, ఆకు కూరలు, కప్పలు, పాములు తిని ఎలాగతపారి అనే విషయాన్ని పిచపట్టిన మరిగెల్లా రాసిన "మిని మాన్యువల్ ఆఫ్ అర్బన్ గెరిల్లా" అనే పుస్తకం కూడ పోలీసులు పిరిగ్గ దొరికింది. ఈ పుస్తకాన్ని "మార్చిన్ కొలాడో కాల్లోస్ ఫ్లాడిన్" అనే ప్రచురణ సంస్థ అచ్చేసింది.

ఇదే విధంగా శత్రుమూకను ఎదుర్కొనేందుకు ఉపయోగించే మందుగుండు సామగ్రి, మారణ యుధాలను గూర్చి రాబర్ట్ హుస్సెల్ ప్రచురించిన హై ఎక్స్‌ప్లోసివ్ అండ్ ప్రొపెలెంట్" అనే పుస్తకాల ప్రతులు దొరికాయి.

కాగా పోలీసులు ఈ పుస్తకాలు దొరికిన సంఘటనపై అరా తీసే ప్రయత్నాల్లో వున్నారు. ఆంధ్రప్రదేశ్ పాలకుప్పం సంఘంపై నిషేధం విధించమని కోరినప్పటికీ కేంద్రం తటస్థంగా వుండటంపట్ల కూడా పోలీసులు ఆక్షేపిస్తూ వ్యక్తం చేస్తున్నారని తెలిసింది.

ఆంధ్రభాస్కర్ అరెస్ట్

కర్షక పరిషత్‌లకు అడ్‌హాక్ కమిటీలు నియమించాలి

హైదరాబాదు, మార్చి 9:

రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర కర్షక పరిషత్తు, మండల కర్షక పరిషత్తులను చట్టబద్ధమైన సంస్థలుగా ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రికి తెలుగు రైతు మాజీ కార్యవర్గసభ్యులు అభినందనలు తెలిపారు. ఈ పరిషత్తులలో సభ్యులను చేర్చిందడం పూర్తయి ఎన్నికలు జరిగేలోగా, పరిపాలన వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడానికి పార్టీ ప్రమేయంలేకుండా రైతుల సంక్షేమం కోరే ప్రముఖ వ్యక్తులతో కూడిన అడ్‌హాక్ కమిటీలను నియమించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈనెల 18వ తేదీన ఉగాది పర్వదినాన లాల్ బహదూర్ స్టేడియంలో లోక్‌సభ స్పీకర్, అఖిలభారత కృషిక్ సమాజ్ అధ్యక్షుడు శ్రీబలరాంజాక్కర్ ప్రారంభించనున్న కర్షక పరిషత్ రాష్ట్ర రైతుసంఘం కల్పవృక్షం కాగలదని తెలుగు రైతు మాజీ అధ్యక్షుడు శ్రీ వి. నరసారెడ్డి, మాజీ కోశాధికారి శ్రీపి. సత్యనారాయణరెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి డా॥ యం.పంచివి శివాజి, రాష్ట్ర డ్రెయినేజి బోర్డు చైర్మన్ శ్రీ తుమ్మలచౌదరి, అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దాబీ.వెంకటస్వామి విలేకరుల సమావేశంలో అన్నారు.

ప్రారంభోత్సవానికి రైతులు, వ్యవసాయ రంగంతో సంబంధమున్న ప్రముఖులందరూ హాజరుకావాలని వారు విజ్ఞప్తిచేశారు. వ్యవసాయ ఉత్పత్తులను పెంపొందించడం, పంటలకు గిట్టుబాటుధరలను అందించటం ఉత్పత్తి ప్రణాళికలు తయారుచేయడం ముఖ్య ఉద్దేశాలుగా నెలకొల్పబోయే కర్షక పరిషత్‌లలో ప్రభుత్వ శాఖలను సమన్వయపరచడానికి, సహకారంతో రైతుసంక్షేమంకోరే అందరు కృషి చేయాలని వారు విజ్ఞప్తిచేశారు.

నక్సలైట్ల అధీనంలో సైనికరహస్యవ్యూహాలు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 9:

కర్ణాటక రాష్ట్రం కేంద్రంగా పీపుల్స్‌వార్‌గ్రూప్‌కు చెందిన నక్సలైట్లు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సాలలో తీవ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు మనరాష్ట్ర పోలీసులు ఇటీవల కర్ణాటకలో జరిపిన దాడులవల్ల వెల్లడయింది.

ఈ దాడుల్లో అత్యంత ముఖ్యులైన కొరియర్లను, కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారు. అంతేగాకుండా మందుగుండు సామగ్రి, విదేశీ సహకులు, తీవ్రవాద రహస్య కార్యకలాపాలను తెలియజేసే రాష్ట్ర-కేంద్ర కమిటీలకుచెందిన రహస్య ఉత్తరాలు కూడ పోలీసులకు లభ్యమయ్యాయి.

అంతేగాకుండా మహారాష్ట్ర జాతీయ సేవలు అధీనంలో వుండే గెరిల్లా యుద్ధానికి సంబంధించి విదేశీ నిపుణులచే రాయబడిన వ్యూహరచనకుచెందిన పుస్తకాలు దొరికాయి. ఈ పుస్తకాలన్నీ మిట్టీలోని లైబ్రరికి చెందిన పుస్తకాలు పీపుల్స్‌వార్ నక్సలైట్ల చేతికెలా వచ్చాయనేది తెలియక పోలీసులు విస్తుపోతున్నారు.

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా ఆంధ్రప్రదేశ్‌లతోసహా గోదావరి పరీవాహక ప్రాంతంలో రోజురోజుకీ పెరిగిపోతున్న తీవ్రవాదాన్ని ఎలా అదుపు చేయాలనే విషయాన్ని ఆయా రాష్ట్రాలకు చెందిన పోలీసు అధికారులు సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం తీవ్రవాదుల్ని వెంటాడి నిర్మూలించేందుకే అసలు ఈ దళాల్ని నడుపుతున్న నాయకుల రహస్య స్థావరాల్ని చేదించగల్గితే కొంతమేరకైనా అదుపు చ

రాష్ట్ర న్యూట్రిషన్ కౌన్సిల్ (ఆంధ్రప్రదేశ్) ఆర్.టి.ఇ. ఎంప్లాయీస్ నిబ్బంది గత 38రోజులుగా తమ కోర్కెల పరిష్కారానికి రిలే నిరాహారదీక్ష చేస్తున్న దృశ్యం.

పీడితబద్ధ రష్యా జాతి కలహాలు

మాస్కో, మార్చి 9:

ప్రస్తుతం జాతి కలహాలతో భగ్గుమనుతున్న సోవియట్ యూనియన్‌లో మైనారిటీలు కొందరు ప్రభుత్వం అదుపాజ్ఞలను ధిక్కరిస్తుండడంతో క్రెమ్లిన్ రాజకీయ నాయకత్వం సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. ఇటీవల సోవియట్ దక్షిణ ప్రాంత రాష్ట్రమైన ఆర్మీనియాలో పాడులు తమ ఇడుగుపాదుగునడన్న అజర్‌బాయిజన్లు, ఎస్టోనియన్లలో కలహించి వీధుల్లో ప్రదర్శనలకు దిగారు. లిథ్వేనియా రాజధాని విల్నియాలో ప్రదర్శనలు జరిపిన అనేకమంది పౌరులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

సరిహద్దుల్లో పక్క పక్కనేఉన్న ఆర్మీనియా, అజర్‌బాయిజన్ రాష్ట్రాల్లో నివసించే రెండు విన్న జాతులమధ్య చెలరేగిన కలహాలకు అనేకమంది మరణించారు. ఆర్మీనియన్లు ధాటికి తట్టుకోలేక అజర్‌బాయిజన్ రిపబ్లిక్‌లోని పాడులు కొందరు ఇళ్ళువిడిచి పారిపోయారు. జాతి దురాభిమానంతో చెలరేగిన జాత్యంతరకలహాల్ని, వివిధ జాతుల మధ్య సామరస్యానికి సోవియట్ ప్రభుత్వం చేస్తున్న కృషికి చితిరగ్గిస్తున్నట్లు భావిస్తున్నారు.

జార్ చక్రవర్తుల ఏలుబడి నుంచి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ హస్త గతమైన సోవియట్ సామ్రాజ్యం వివిధ జాతుల సంగమ స్థావరంగా ఇప్పటికీ నిలవాల్సుకోలేదని పరిశీలకుల అభిప్రాయం. 19వ శతాబ్దిలో రష్యా సందర్శించిన అడాల్ఫ్ డికస్టీన్ "కేంద్రం అధిపత్యంలో వివిధ గ్రామాలను ఒక చోట కలిపి ఉంచిన జైలు వంటిది రష్యా" అని అభివర్ణించాడు. అయితే కేంద్ర పెత్తనం కొన్ని సందర్భాలలో జాతికలహాలు రక్తపాతానికి దారి తీయకుండా నివారించగలిగింది, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 70 ఏళ్ళ చరిత్రలో జాతి కలహాలపై పోరాటం సాగిస్తూనే ఉంది జాతుల వారీగా దేశాన్ని విభజించే శక్తులవట్ల క్రెమ్లిన్ నాయకత్వం అప్రమత్తంగా ఉందోంది. అయితే జాదావు నూరు పైగా జాతులు ఒక్క దేశంగా జీవనం సాగిస్తున్న ఈ దేశంలో ఎక్కడో ఓ మూల బద్దలా గమనంలో ఇలాంటి అవ్రభుతులు తప్పడంలేదు.

ఏప్రిల్ నాటికి తమిళనాడు ఓటర్లలిస్టు

మద్రాస్, మార్చి 9 :

తమిళనాడు ఓటర్లలిస్టులు ఏప్రిల్ 2 నాటికి విడుదల అవుతాయని తమిళనాడు గవర్నర్ శ్రీ అలగ్జాండర్ తెలిపాడు.

వాటిపై ఎవరికయినా ఫిర్యాదులున్నట్లయితే తరువాత 20 రోజులు లోగ తెలియజెయ్యాలని ఆయన తెలిపాడు. ఎన్నికల తేదీని ఎన్నికల సంఘంపే నిర్ణయిస్తుందని అయితే తనను సంప్రదించారో ఆ తేదీని ఖరారు చేస్తారని అయన చెప్పాడు.

గల్ఫ్‌లో ఇరాక్ దాడులు

నికోసియా, మార్చి 9 :

సింధుశాఖలో తిరిగేనౌకలపై దాడులు తిరిగి ప్రారంభించినట్లు ఇరాక్ ప్రకటించింది. ఇరానియన్ నగరాలపై 8వతేదీన నాలుగుమిసైలీలు ప్రయోగించామని క్వాం, ఎస్ఫహాన్ నగరాలు యీ దాడులకు గురయ్యాయని బాగ్దాద్ వెల్లడించింది. 12గురు మరణించారని టెహరాన్ తెలిపింది. ఇరాక్ నగరం మోసుల్‌పై రెండు మిసైలీలను వదిలామని కూడా ప్రకటించింది. ప్రతీకార చర్యలు సాగిస్తూనే వుంటామని సూచించింది.

ఇరాక్‌యుద్ధ విమానాలు ఒక ఇరానియన్ సూపర్‌ట్యాంకర్‌పై దెబ్బ తీశాయని బాగ్దాద్ సైనికాధికారులు తెలిపారు.

నేడు టి.వి.లో

ఉ. 7-30 వందేమాతరం, సుప్రభాత్
7-35 హిందీ వార్తలు
7-45 ఉల్లాపుల్లా
7-50 ఎఫెన్ ఇన్‌విక్రాత్
8-05 ఇంగ్లీషు వార్తలు
9-00 పెరిస్కూల్
మ. 12-45, 4.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
సా. 6-00 ప్రకటిత కార్యక్రమం
6-25 మహిళా కార్యక్రమంలో వాసిరెడ్డి సీతాదేవి రచన "గ్రహబలం"
6-40 యువజన కార్యక్రమం కామాక్షి గాత్రసంగీతం
6-50 కుటుంబ సంక్షేమం పి ప్రతుకు కథ-నాటిక
7-05 చిత్రలహరి
7-30 వార్తలు
7-40 చిత్రలహరి తరువాయి భాగం
8-10 తలేకుమ్బారావు-సీరియల్

జాతీయకార్యక్రమాలు

8-40 సమాచార్
9-00 హోసిఅల్హోసి
9-30 ఇంగ్లీషువార్తలు
9-50 పన్‌పడ్ సమాచార్
10-00 క్విట్-టైమ్‌క్విజ్
10-30 పార్లమెంటు వార్తలు
10-40 స్పోర్ట్స్ స్పెషల్
11-25 ముఖ్యవార్తలు

వినియోగ దారుడు తీసుకోని పామోలిన్ ఏమవుతోంది?

హైదరాబాద్, మార్చి 9:

నిత్యావసర సరుకుల (రేషనింగు) దుకాణాల ద్వారా పామోలిన్ నూనెను తక్కువ ధరకు ప్రజలకు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన జరుగుతున్నా, దానిలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, సరుకులందాల్సు పామోలిన్ డబ్బాలను బ్లాకులో అమ్ముకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

రేషన్ షాపుల ద్వారా రెండుకిలోల పామోలిన్ డబ్బా రూ. 37అమ్మాలి. పచ్చ కార్డు మీద ప్రతి నెల రెండు కిలోల డబ్బా ఒకటి ఇస్తారు. ఇందులో కార్డులున్న వారు ఎంతవరకు ఈపామోలిన్ నూనెను సద్వినియోగపరచుకుంటున్నారు?

మధ్యతరగతి కుటుంబీకులు, అంతకన్నా తక్కువేదవాడు మాత్రమే ఎక్కువగా ఈ పామోలిన్ నూనెను వాడుతున్నట్లు పరిశీలనలోవెల్లడైంది. ఒక్కో రేషన్ షాపులో ఇంచుమించు 300-500 వరకు కార్డులుంటే అందులో సగానికిపైగా పామోలిన్ డబ్బాలు దుకాణందార్లు బ్లాకులో అమ్ముకుంటున్నారని పలువురులోపించాడు. ఒక్కో సర్కిల్‌లో సుమారు వందకుపైగా రేషన్ షాపులుంటే వాటిని అధికారులు తనిఖీ చేస్తున్నారా? లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

రెండు కిలోల పామోలిన్ డబ్బా ఖరీదు రూ. 37 కాగా, బ్లాకు రూ. 38, 40, 42 వరకు అమ్ముకున్నట్లు తెలుస్తోంది. పామోలిన్‌నూనెను కొన్ని కుటుంబాలవారు వాడటంలేదు. కారణం ఈ నూనెను వాడటం వలన శరీరంపై దురదపుట్టిస్తుందట!

ముఖ్యంగా ఈ నూనెను బయట నూనెదుకాణాలవారు ఖరీదుచేసి కుసుమ, పల్లీనూనెలను కల్తీ చేస్తున్నారని వార్త వ్యాప్తంచేశారు. సుమారు వందకిలోల కుసుమనూనెలో 25కి లోవరకు పామోలిన్‌నూనెను కలిపి అమ్ముతున్నారు అదేవిధంగా పల్లీనూనెలో సగానికిసగం పామోలిన్ కలుపుతున్నారు. కారణం ఇందులో పామోలిన్ కలిసినట్లు వాసన పసిగట్టలేము అయితే ఈవిధంగా అన్ని దుకాణాలవారు చేస్తున్నారని చెప్పలేము. కొన్ని దుకాణాలవారే ఈ అక్రమానికి పాల్పడి ప్రజలను మోసగిస్తున్నారు. చలుపు ప్రదేశంలో పామోలిన్ గడ్డకడుతుంది. కాబట్టి దీనిని బ్లాకులో కూడా కలుపుతున్నారేమోనని పలువురు అనుమానపడుతున్నారు.

రేషన్‌షాపు యజమానులు ఈనూనె దుకాణందార్లకు కుమ్మకై ప్రజలను మోసగించడానికి అవకాశం కలుగుతున్నదంటే, రేషన్ షాపుకువచ్చేపామోలిన్ డబ్బాలను కొన్ని కుటుంబాలవారు కొనగోలు చేయకపోవడమే.

కొన్ని కుటుంబాలవారు పామోలిన్ నూనెను వాడకపోయినా వారి ఇళ్ళలో ఏవైనా శుభకార్యాలు జరిగినప్పుడు నూనె వంటలకు తప్పనిసరిగా వాడుతున్నారు. అప్పుడు ఒకేసారి ఎక్కువ పామోలిన్‌డబ్బాలు అవసరంకావడంలో ఆ రేషన్‌షాపువానికే ఒక్కోడబ్బాకు ఎక్కువధర చెల్లిస్తూ కొనుగోలుచేస్తున్నట్లు తెలుస్తుంది. ఈవిధంగా ప్రజలే రేషన్‌షాపువాడు బ్లాకులో అమ్ముడానికి కారణభూతులవుతున్నారు.

ఏది ఏమైనా ఈ రేషన్ షాపుయజమానులకు పామోలిన్ నూనె వల్ల ప్రతి నిత్యం వండుగే.

నగరంలోని రేషన్ షాపులపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి పామోలిన్ నూనెను బ్లాకులో అమ్ముతున్న వారిని కఠినంగా శిక్షించాలని అనేక మంది రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. (కం)

స్వాతంత్ర్యసమరయోధుల విజ్ఞప్తి

కర్నూలు, మార్చి 9 :

కేంద్ర మోదులకు ఇస్తామని ప్రకటించిన నెలవారి పెన్షన్ రు 750 వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర మోదుల నెలవారి పెన్షన్‌ను రు. 500 లకు పెంచాలని కర్నూలు జిల్లా స్వాతంత్ర్య సమర మోదుల కార్య నిర్వాహక వర్గ సమావేశం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది. సమావేశానికి జిల్లా సంఘ అధ్యక్షుడు శ్రీ గుర్రం వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రముఖ స్వాతంత్ర్య మోదులు మాజీ ఎమ్మెల్యేలు శ్రీ టి. కె. ఆర్. కర్ణ శ్రీ హేచ్ సత్యనారాయణ శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి (గామాగో) నంద్యాల మండల అధ్యక్షుడు శ్రీ పై. సుబ్బారెడ్డి లతో సహా 20 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ఇటీవల మరణించిన మోదులకు సమావేశం శ్రద్ధాంజలి ఘటించింది.

రాష్ట్ర సంఘానికి కార్యవర్గ సభ్యునిగా జిల్లా అధ్యక్షుడు శ్రీ గుర్రం వెంకటరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సంఘం సభ్యులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, ఇండ్ల స్థలాలు మంజూరు చేసి కూడు గుడ్డ కేటాయించాలని, గ్రంథాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, వైద్యశాలలకు స్వాతంత్ర్య మోదుల పేర్లు పెట్టాలని కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. పేర్లు సూచించే విషయంలో కలెక్టరుతో చర్చించడానికి ఉప సంఘాన్ని నియమించారు.

కర్నూలు జిల్లా స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, ప్రముఖ స్వాతంత్ర్య సమర మోదుల చరిత్ర, సేకరించి, ఆ వివరాలతో గ్రంథాన్ని ప్రచురించాలని తీర్మానించి, ఈ పనికి ఉప సంఘాన్ని నియమించారు.

దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి స్వాతంత్ర్య మోదుడైన సర్దార్ పాయ్యలవాడ నరసింహారెడ్డి స్మారకార్థం తపాలా బిళ్లను విడుదల చేయాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఈ విప్లవవీరుని పేరిట స్మారక భవనం నిర్మించడానికి ఉచితంగా స్థలం కేటాయించాలని కలెక్టరుకు, ముఖ్యమంత్రికి సభ విజ్ఞప్తి చేసింది. భవన నిర్మాణానికిగాను లక్ష రూపాయల విరాళం సేకరించడానికి ఉప సంఘాన్ని నియమించారు.

నీటి తీరు వామపక్షానికి తగ్గిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా అధికారులు పాటించడం లేదని, పన్నుల వసూళ్ళ విషయంలో సక్రమంగా ఉత్తర్వులు అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

లాసా అల్లర్లలో 9 మంది మృతి

పీకింగ్, మార్చి 9 :

టిబెట్ రాజధాని లాసాలో చైనా అక్రమణకు వ్యతిరేకంగా ప్రదర్శన జరుపుతున్న వ్యక్తి, పోలీసులకుజరిగిన ఘర్షణల్లో 9మంది మరణించారు.

శనివారంనాడు లాసాలో వేలాది ప్రదర్శకులు, బౌద్ధ సన్యాసులతోసహా నిశ్శబ్ద ప్రదర్శనలు నిర్వహించారు.

కోళ్ల పెంపకందార్లకు మొక్కజొన్న

హైదరాబాద్, మార్చి :

కోళ్ళ పరిశ్రమల రైతులు ఉమ్మడి సంఘం పేర్లను రాష్ట్రపౌరసరఫరాల్రి అభివృద్ధి కార్పొరేషన్‌లో ఈనెల 15 నాటికి రిజిస్టర్ చేసుకోవాలి. కేంద్రం దిగుమతి చేసిన మొక్కజొన్న కావలసినవారు క్వింటాలుకు రు. 40 అధ్యాన్సుగా పాల్‌ట్రీ మార్కెటింగ్ సెంటర్ సబ్‌సెంటర్‌లో కట్టవచ్చు. మొక్కజొన్న అసలు ఖరీదు క్వింటాల్ రు. 180 అవుతుంది. ఏప్రిల్ నెలాఖరుకి సరుకు సిద్ధమవుతుంది. మార్చి 5కి ముందు రిజిస్టర్ చేసుకొన్నవారు రు. 40 ని అధ్యాన్సుగా మార్కెటింగ్ సెంటర్లలో కట్టవచ్చు. సరుకు చేతికందగానే రైతులు మిగతా పైకం కట్టవచ్చు.

కమిషన్ పేరుతో బాంకుల దోపిడి

కర్నూలు, మార్చి 9

జాతీయంచేసిన బ్యాంకులు డ్రాఫ్టులు, బ్యాంకర్స్ చెక్కులు జారీచెయ్యడానికి చిన్న మొత్తాలకు గూడా రు 10ల కమిషన్ తీసుకోవడం అన్యాయమని భారతీయ జనతాపార్టీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వి. నాగాంజనేయులు కేంద్రానికి, రిజర్వుబ్యాంకుకు, భారతీయ బ్యాంకర్ల సంఘానికి విన్నవించాడు.

ఇదివరకు యీ కమిషన్ రూ.2 ఉండేదని-దానిని హఠాత్తుగా రూ.10కి పెంచటంవల్ల చిన్న మొత్తాలు డ్రాఫ్టులు తీయడంలేదు వాడు ఎంతో నష్టపోయిన్నారని ఆయన ఆరోపించాడు.

రాష్ట్రప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తున్నది

వరంగల్, మార్చి 9:

భవళేశ్వరం క్రిందపున్న ఆయకట్టు దాటిల ప్రయోజనంకోసం పోచంపాడు రిజర్వాయర్‌ను ఖాళీచేయటంపట్ల టి.టి.పి. కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ పన్నాల శ్రీరాములు తీవ్ర నిరసన తెలిపాడు. రాష్ట్రప్రభుత్వానికి తెలంగాణా రైతుల పట్లకల నిర్లక్ష్య వైఖరి యింకుకు కారణమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

తెలంగాణా రైతును అదుకోవలసిన బాధ్యత ప్రభుత్వమే కనుక లక్ష ఎకరాలు మెట్టపంటకు, లక్ష ఎకరాల వరిపైదుకు కలిపి 7లక్షల టి.ఎం.సి.ల నీరు వదిలి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల రైతులను ఆదుకోవాలని ఆయన కోరాడు.

ప్రభుత్వం సహాయం చేయకపోతే రైతులే సమైక్యంగా ఉద్యమాన్ని నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చాడు.

ఇటీవల జరిగిన జడ్.పి.సి అత్యవసర సమావేశంలో యీ విషయమై ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలని శ్రీ శ్రీరాములు ప్రయత్నించాడు. కాని అధ్యక్షుడు అంగీకరించక పోవడంతో నిరసనగా సభ నుండివాకౌట్ చేశాడు.

రీగన్ వారసుడు బుష్?

వాషింగ్టన్, మార్చి 9 :

అమెరికా అధ్యక్ష పదవి జరిగే ఎన్నికలకు ముందుగా జరిగిన ప్రాథమిక పోలింగులో వ్రస్తుత ఉపాధ్యక్షుడు శ్రీ జార్జి బుష్‌కు అత్యధిక వోట్లు లభించాయి. 17 పోటీలు జరుగగా వాటిలో 16లో ఆయన గెలుపొందాడు. రిపబ్లికన్ల పరుగుకు బ్రేక్ పడింది. ఇది ప్రాథమిక బాలెటింగుగా భావించబడుతున్నది. శ్రీ రీగన్‌కు శ్రీ బుష్‌కు మధ్యగా పోటీగాందాడు టెక్సాస్ ఫ్లోరిడా, ఉత్తర కరోలినాలలో ఆయన ఘనవిజయం సాధించాడు. కనుక అభ్యర్థిగా ఆయన ఎంపికవడాన్ని ప్రత్యర్థులు సవాలుచేయలేరు, అన్న ప్రశ్న వుదయించింది.

మెసాచుసెట్స్ గవర్నరు మైకేల్ డుకాకిస్ (డెమొ) ఫ్రంట్ రన్నర్‌గా వస్తున్నాడు. టెక్సాస్, ఫ్లారిడాలలో గెలుస్తున్నాడు. అయిన ఆ పార్టీ అభ్యర్థి ఎవరన్నది యింకా అనిశ్చితంగానే వున్నది.

నల్లజాతి అభ్యర్థి జాకాసన్ నాయకుడు జెస్సి జాక్సన్ నాయగు దక్షిణరాష్ట్రాలో గెలిచాడు. సెనేటరు ఆల్బర్ట్ గోర్ మరో నాలుగిట్లో గెలిచాడు.

అమెరికా చరిత్రలోనే యింత పెద్ద ఎత్తున ప్రాథమిక పోలింగు జరుగలేదు. డెమొక్రాట్లు 20రాష్ట్రాలు రిపబ్లికన్లు 17రాష్ట్రాలు గెలుచుకున్నారు. పేనవిలో అభ్యర్థుల ఎంపికకు పార్టీ సమావేశాలు జరుగుతాయి.

రాజ్యసభకు గంగాధరం నామినేషన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 9 :

ఈ నెల 28న జరుగనున్న రాజ్యసభ ఎన్నికల్లోపోటీచేయటానికి తెలుగుదేశం అభ్యర్థులు, మాజీ కాబినెట్ మంత్రి శ్రీ మాదాసు గంగాధరం బుధవారం నాడు నామినేషన్ వేశారు.

కాంగ్రెస కార్యదర్శి శ్రీ పదాల వెంకటరెడ్డి సమక్షంలో నామినేషన్ వేసినట్లు శ్రీ గంగాధరం పేర్కొన్నారు. శ్రీ గల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి దరిపరిచారు.

వైస్‌ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లను నియమించాలని విజ్ఞప్తి

అనంతపురం, మార్చి 9 :

ఎస్. కె. యూనివర్సిటీలో గత 4. నెలలుగా వైస్‌చాన్సలర్ మరియు రిజిస్ట్రార్ లేనందున విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, పరిపాలనా యంత్రాంగం స్థంభించిపోయిందని. దీనివల్ల అనేక సమస్యలు ఉత్పన్న మవుతున్నాయని విద్యార్థి సంఘం తెలియజేసింది. వెనుకబడిన ప్రాంతంలో నెలకొల్పబడ్డ ఈ విశ్వవిద్యాలయంలో అప్పటికి అనేక సమస్యలున్నాయని. వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లు లేకపోవడంతో యూనివర్సిటీలో అభివృద్ధి కుంటుబడుతున్నదని, ప్రతిసమస్యకు, ప్రతివిషయానికి అనుమతి కోసం హైదరాబాదుకు వెళ్లడం అక్కడ ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్‌ను కలవడం తరుచు మించిన భారమవుతున్నదని. వైస్‌చాన్సలర్ యూనివర్సిటీలో లేనందున అనేక కాలంలో లెక్చరర్స్ నియామకాలు జరగక విద్యార్థులుఇబ్బందులు పాలవుతున్నారని యూనివర్సిటి యంత్రాంగంలో కీలకమైన స్థానంలో ఉన్న వైస్‌చాన్సలర్, రిజిస్ట్రార్‌లను వెంటనే నియమించాలని, లేనిచో విద్యార్థులు ఆందోళన చేబట్టాల్సి వస్తుందని విద్యార్థి సంఘం వైర్మన్ ఎ.కృష్ణయ్య సెక్రటరీ శ్రీ టి. ఆర్. శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ శ్రీజి.మనోరంజన్ రెడ్డిలు తెలియచేసినారు. (ని)



నెహ్రూపట్ల గ్రోమికో అభిమానం అర్ణవం

మాస్కో, మార్చి 9 :

సోవియట్ అధ్యక్షుడు అంద్రీ గ్రోమికో ఆటీపలో విడుదలయిన ఒక పుస్తకంలో ఇండియా గురించి, మహాత్ముని నుంచి రాజీవ్ గాంధి వరకు భారత నేతల గురించి తన జ్ఞాపకాలను 16 పేజీలలో వర్ణించాడు. 'మరచిపోలేని మధురానుభూతులు' పేరిట రెండు సంపుటాల్లో ముద్రించిన ఈ పుస్తకంలో భారత్, సోవియట్ యూనియన్లు అతి సన్నిహిత సంబంధాలు గల మిత్రదేశాలని ఆయన పేర్కొన్నాడు. శాంతి మూలస్తంభంగా ఈ రెండు దేశాలు అనుసరించిన విధానం మొత్తం అంతర్జాతీయ పరిస్థితిని ఎంతో ప్రభావితం చేసినట్లు ఆయన అభిప్రాయపడ్డాడు.

గాంధీ మహాత్ముని జ్ఞానేన్నదూ కలుసుకోలేదని, చెబుతూ ఆయన హత్య యావత్ ప్రపంచాన్ని కదిలించేసినట్లు గ్రోమికో పేర్కొన్నాడు. భారత విదేశాంగ విధానగతిని మహాత్ముడు ఎంతగానో ప్రభావితం చేశారని ఆయన అన్నాడు. మహాత్ముని గురించి ప్రస్తావిస్తూ దగదర్శిత్వను కూడా పేర్కొని, సనాతన భారతీయ త్వాత్మిక చింతనను దగదర్శిత ప్రతిబింబిస్తున్నదని ఆయన అభివర్ణించాడు. ఇక జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధి, కృష్ణ మీనన్ రాజీవ్ గాంధిలతో తన సమావేశాలను ఆయన వివరంగా ప్రస్తావించాడు.

నెహ్రూ పట్ల అత్యంత గౌరవాభిమానాన్ని ప్రకటిస్తూ ఆయన శ్రేష్ఠ సంస్కర్తయని, మహోన్నతుడైన రాజకీయ శ్రేష్ఠ అని గొప్పదేశభక్తుడు దార్శనిక శ్రేష్ఠ అని గ్రోమికో అభివర్ణించాడు. 1955లో ఢిల్లీలో నికితా క్రుశ్చేవ్ నేతృత్వంలో సోవియట్ ప్రతినిధి వర్గంతో నెహ్రూ జరిపిన చర్చలను ఆయన ప్రస్తావించాడు. ఆ బృందంలో తానూ వచ్చాడనని ఆయన చెప్పాడు. సోవియట్ యూనియన్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ అధినేతలతో అంతకు క్రితం సంవత్సరం జెనివాలో జరిగిన చర్చల వలితాలను ప్రస్తావిస్తూ "ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినట్లేనని" క్రుశ్చేవ్ అన్నప్పుడు వెంటనే నెహ్రూ అందుకుని "మితిమీరిన ఆశావాదం పనికిరాదని మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను ప్రచ్ఛన్నయుద్ధం ఇంకా తొలగిపోలేదన్న భావం ఇకముందు కూడా మిమ్మల్ని వదిలిపెట్టక పోవచ్చు" అని హెచ్చరించాడని చిరునవ్వులో చెసిన వ్యాఖ్య గ్రోమికో ప్రసంగంలోనున్న సంఘటన తనకు ఇప్పటికీ స్పష్టంగా గుర్తున్నదని గ్రోమికో పేర్కొన్నాడు.

సంభాషణల మధ్యలో ఉన్నట్లుండి నెహ్రూ ఎలాస్టిక్‌గా మారిపోయే వారో చెబుతూ క్షణకాలం చిత్తడువులా అయిపోయి అర్థనిమీలిత నేత్రాలతో ఆలోచనల్లో మునిగిపోయే నెహ్రూ స్వభావాన్ని గ్రోమికో సందర్భపరిచాడు. ప్రస్తావించాడు. ఆకర్షణమీనన్ గురించి మాట్లాడుతూ ఆయన పడుపులు, దిండ్లు, దుప్పట్లు లేకుండా నేలపై పడుకునే వాడని విన్నాను, ఒక సందర్భంలో ఆయనతో కలసి లేచి కూర్చుతూ ఆ విషయం నిజమేనా అని అడిగినట్లు గ్రోమికో చెప్పాడు. అందుకు మీనన్ జవాబిస్తూ అది వాస్తవమేనని, నిజానికి ఇండియాలో అక్షలాది ప్రజలు అలాగే పడుకుంటారనీ చెప్పినట్లు గ్రోమికో పేర్కొన్నాడు. ఇందిరాగాంధితో చర్చల ద్వారా తనకు గరిగిన అనుభూతులను వివరిస్తూ, అణుయుద్ధ నివారణకు ఆమె చేసిన కృషిని ఆయన అభినందించాడు. సోవియట్ ప్రజల దృష్టికి ఇండియాను ఆమె పరిచయంచేయ జేశారని ఆయన కొనియాడాడు. రాజీవ్ గాంధి పిన్న వయస్సులో ఉన్నా, చురుకైన రాజకీయ వేత్తగా, విశాల దృక్పథం గల వ్యక్తిగా తనను ఆకట్టుకున్నట్లు ఆయన వర్ణించాడు.

శ్రీరస్తు - శుభమస్తు - శ్రీ శ్రీపురందరి పరమేశ్వరాంబకు,

ఆంధ్రపత్రిక

శ్రీ విశ్వావసు సంవత్సర పూర్ణశాస్త్రీయ పంచాంగము

'దైవజ్ఞచింతామణి' శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి,
'శాస్త్రప్రవీణ' శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సిద్ధాంతి సోదరులచే గుణింపబడినది.

విశిష్టపు బుక్‌పోస్టులో రూ. 11.00 ఆంధ్రపత్రికా కార్యాలయము ప్రతి 1-కి రూ. 5-00
గాంధీనగరం - విజయవాడ-3. - చాదర్‌ఘాట్ - హైదరాబాద్-29.

అమెరికా ఉపాధ్యక్షుడు డాక్టర్ జేమ్స్ ఇటీవల హంట్స్‌విల్ (అలబామా) లోని అమెరికా అంతరిక్ష పరిశోధన కేంద్రాన్ని సందర్శించినప్పుడు ఒక పరికరాన్ని ఉపయోగించి గాలిలో అటు ఇటు ఊగుతూ రోదసి విహారానుభూతిని పొందుతున్న దృశ్యం.

అనంతపురం మున్సిపాలిటీ బడ్జెట్ ఆమోదం

అనంతపురం, మార్చి 9:

గురువారం చైర్మన్ వాకాయల రెడ్డి అధ్యక్షతన ఉదయం 11 గం॥ లకు జరిగిన కౌన్సిల్ సమావేశంలో అనంతపురం మున్సిపాలిటీ బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించారు.

సమావేశానికి తెలుగుదేశం సభ్యులు హాజరుకాక పోవడాన్ని చేర్మన్ తీవ్రంగా విమర్శిస్తూ బడ్జెట్ సమావేశాలకు రాజకీయాలరంగుపూయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించాడు.

4వవార్డులోవాడాపు40 ఏళ్ళుగాగుడి కలుపేసుకునివిడిచిపెట్టిన్నపేదలను నిరాశ్రయుల్ని చేస్తూ వారిని బాధిచేయించినందుకు కౌన్సిలర్లు శ్రీ వెంకటరెడ్డి ఆదినారాయణ కమిషనరుపై నిలదీసి ప్రశ్నించారు.

హైదరాబాద్‌లోని ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీర్‌వద్దకు రక్షిత మంచినీటి పథకం విషయమై చర్చించడానికి ప్రతినిధి వర్గాన్ని పంపాలని కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. (వి)

వ్యయాన్ని చూపారు. బడ్జెట్‌లో 20 శాతం నీటి సరఫరాకు, 13 శాతం డ్రయినేజీలకు 1.9 శాతం రోడ్లకు 10 శాతం విద్యుత్ సౌకర్యాలకు 7 శాతం వీధి దీపాలకు 7 శాతం నిర్మాణాలకు, 10 శాతం పారిశుద్ధ్యానికి 14 ఇతరాలకు కేటాయించారు.

REHABILITATION COUNCIL

(4-Vishnu Digamber Marg, New Delhi-110 002)

ADMISSION NOTICE

Applications are invited from eligible candidates on prescribed form to undertake a Joint Entrance Examination for admission to First Year Professional Courses being conducted by Institutions in India as follows:—

NAME OF INSTITUTION	NAME OF COURSE
National Institute of Rehabilitation Training and Research, Olatpur, P.O. Bairoi, Distt. Cuttack-754 010.	B.Sc in Physiotherapy (3½ Years duration); B.Sc in Occupational Therapy (3½ Years duration); Diploma in Prosthetic & Orthotic Engineering (2 Years duration)
National Institute for the Orthopaedically Handicapped, Bonhooghly, B.T. Road, Calcutta-700 090.	Diploma in Physiotherapy (3 Years duration); Diploma in Occupational Therapy (3 Years duration); Diploma in Prosthetic & Orthotic Engineering (2 Years duration)
Institute for the Physically Handicapped, 4-Vishnu Digamber Marg, New Delhi-110 002.	Diploma in Physiotherapy (3 Years duration); Diploma in Occupational Therapy (3 Years duration)

The Joint Entry Examination will be conducted at Allahabad, Bhubaneswar, Bombay, Calcutta, Dehradun, Delhi, Gauhati, Hyderabad & Madras.

A candidate must have passed 12th class examination under 10+2 System or an equivalent examination with Physics, Chemistry, Biology & English securing 50% marks in PCB to join B.Sc/Diploma in Physiotherapy and Occupational Therapy Courses and with Physics, Chemistry, Mathematics and English securing 50% in PCM to join Diploma in Prosthetic & Orthotic Engineering Course. (40% in case of Schedule Caste, Scheduled Tribe and Physically Handicapped candidates in PCB or PCM as applicable). 15% Seats for SC and 7½% for ST candidates are reserved in all Institutes.

Those candidates who will be appearing in 12th class Examination under 10+2 system or equivalent Examination in March/April 1988 and whose results are likely to be declared before 1st July, 1988 and hope to obtain required percentage of marks are also eligible to apply. A candidate should have attained or will attain the age of 17 (Seventeen) Years on 1st of October, 1988.

The Prospectus alongwith prescribed application form (separately for (i) Physiotherapy/Occupational Therapy & (ii) Prosthetic & Orthotic Engineering) may be obtained personally from the office of Rehabilitation Council at New Delhi and all other Three Institutions noted above on payment of Rs. 5/- in cash on all working days from 10.00 A.M. to 4.00 P.M. The Prospectus will also be available against Cash payment of Rs. 5/- from (1) National Institute of Visually Handicapped, 116-Rajpur Road, Dehradun-248 001 (2) Ali Yavar Jang National Institute of Hearing Handicapped, Kishenchand Marg, Reclamation, Bandra(W) Bombay-400 050 (3) National Institute of Mentally Handicapped, Manovikas Nagar, Secunderabad-500 011 & (4) Govt. Institute of Rehabilitation & Artificial Limbs Centre, K.K. Nagar, Madras-600 083.

Candidates who desire to obtain Prospectus-Cum-Form by post should send Rs. 5/- by I.P.O. on Post Office at New Delhi or by D/D on a Nationalized Bank at New Delhi in favour of "Rehabilitation Council" and a self addressed envelope of size 12 x 28 cms duly stamped for Rs. 2.20 for the purpose addressed to Secretary, Rehabilitation Council, 4-Vishnu Digamber Marg, New Delhi-110 002 to reach before 31.3.88. The application form will be despatched under certificate of posting. No responsibility for loss in transit or late delivery due to postal delays is undertaken by the Council.

Hostel accommodation will be provided as available with the three Institutes.

The application forms duly completed alongwith a Postal Order/D.D. for Rs. 10/- payable to "Rehabilitation Council" at New Delhi should reach Secretary, Rehabilitation Council, 4-Vishnu Digamber Marg, New Delhi-110 002 by 11.4.88. Application received LATE will not be considered

davp87/636

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Hyderabad - 29. Hyderabad Acting Editor: C. V. Rajagopal Rao, Chief Editor: S. Radhakrishna.
Phones: 68037 68092

"లేచింది! నిద్రలేచింది మహిళాలోకం"

ధర్మవరం, మార్చి 9:

లేచింది! నిద్ర లేచింది మహిళా లోకం... అన్న శ్రీశ్రీ గేయాన్ని నిజమనిపించే విధంగా అనంతపురంజిల్లా చెన్నేకొత్తపల్లి మండలంలోని కనుముక్కల పంచాయితీకి సర్పంచ్ 14 మంది వార్డు సభ్యులుగా నిర్మలమ్మ నాగమ్మ, సరస్వతమ్మ, నాగమ్మ, తిప్రమ్మలచెన్నమ్మ పెద్దక్క, సుబ్బమ్మ నాగమ్మ, లలితమ్మ, నాగమ్మ, సుశీలమ్మ లక్ష్మమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ధర్మవరం ఆర్.డి.వో శ్రీ ఎన్.వి.వీరభద్రయ్య తెలిపాడు. ఇందుకు పంచాయితీ ప్రజలే గాక చెన్నేకొత్తపల్లి మాజీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. చెన్నారెడ్డి కృషి చేశారని కూడా తెలిసింది.

ఈ పంచాయితీ సమితిలో 3600 మందిఓటర్లు ఉన్నారు. పంచాయితీ పరిధిలో బసంపల్లి, చెన్నారెడ్డిపల్లి, నర్సింరాయనిపల్లి, ఓబులపల్లి, పెరసన్నాయిపేట, అముదాలపుంట, నాగిరెడ్డి గ్రామాలున్నాయి.

రాష్ట్రప్రభుత్వంపై కోర్టుధిక్కరణ కేసు

హైదరాబాద్, మార్చి 9:

తగిన అర్హతలు ఉండి, 58 ఏళ్ళ వయసులోపు వయస్సుఉన్న గ్రామాధికారుల నందరినీ గ్రామసహాయకులుగా నియమించాలని హైకోర్టు ఫుల్‌బెంచి ఇచ్చిన తీర్పును ఆమోదిస్తూ, రాష్ట్రప్రభుత్వం పెట్టుకొన్న స్పెషల్‌లీవ్ పిటిషన్ కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపైరాష్ట్రప్రభుత్వంఎలాంటి చర్యతీసుకోలేదని, అందువల్ల కోర్టు ధిక్కరణవ్యాజ్యాన్నిమూసివేసిన రాష్ట్రప్రభుత్వం అర్హతకల్గిన గ్రామాధికారుల సంఘం హైకోర్టులో వేసినట్లు సంఘాధ్యక్షుడు శ్రీ వి. ప్రసాదరావు తెలిపాడు. గ్రామాధికారుల తరపున ప్రముఖ న్యాయవాది శ్రీ ఎస్. రామచంద్రరావు వాదిస్తారని కూడా ఆయన తెలిపాడు.

21న మంత్రివర్గ సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 9:

రాష్ట్ర మంత్రిమండలి సమావేశం ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు సచివాలయంలోని కౌన్సిల్ హాలులో జరుగుతుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

మహిళా వారోత్సవాల సందర్భంగా ఈనెల 8న న్యూఢిల్లీలో జరిగిన మహిళా శ్రీడల పోటీలను క్రీడలశాఖ సహాయమంత్రి శ్రీమతి మార్గరెట్ ఆల్వా "టగ్ ఆఫ్ వార్" పోటీలో పాల్గొన్నదృశ్యం.

పంచాయితీ ఎన్నికల్లో ప్రజల నిర్లిప్తత

అనంతపురం, మార్చి 9:

అనంతపురం రెవెన్యూ డివిజన్‌లోని 60 గ్రామాల ప్రజలు పంచాయితీ ఎన్నికలపట్ల అంతగా ఉత్సాహం చూపటం లేదు.

అనంతపురం నుండి అయాగ్రామాలకు వెళ్ళిన పాత్రికేయ బృందంలవద్ద వారు ఎన్నికలపట్ల ఉదాసీనత చూపబోయినా ఉత్సాహాన్ని మాత్రం వ్యక్తం చేయలేదు..

గత ఆరేళ్లుగా కరువుకు గురైన ఈ జిల్లాలో యీ ఏడాది కొద్దిగా పంటలు చేతికి వచ్చాయి. ఈ తరుణములో ఎన్నికలు ప్రశాంతంగా జరగటంవల్ల దౌర్జన్యాలు జరిగే అవకాశం వుందని గ్రామీణులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే నామినేషన్ల దాఖలు ఉపసంహరణ సమయంలో అరాంచనీయ సంఘటనలు పెద్దగా సంభవించలేదు.

అనంతపురం రెవెన్యూ డివిజన్‌లోని 865 పంచాయితీలలో 263 పంచాయితీలకు ఏకగ్రీవ ఎన్నిక జరిగే అవకాశం వుందని భావిస్తున్నారు. 10,12,14 తేదీలలో 596 పంచాయితీలకు ఎన్నిక జరుగుతుంది. ఆరు పంచాయితీలకు వివిధ కారణాలవల్ల ఎన్నికలు జరగటం లేదు.

ఏకగ్రీవ ఎన్నికలు జరిగిన అనేక గ్రామాలలో సర్పంచ్ పదవులు వేలంపాటలో కొన్నవేనని, యీ వేలం రూ. 20 వేల నుండి రు. 1 లక్ష దాకా సాగిందని తెలుస్తోంది. ఈ సొమ్మును గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తారని చెబుతున్నారు.

కొన్ని గ్రామాలలో పరస్పర అనుభవం, సత్ప్రవర్తన ఆదారంగా ఎన్నిక జరిగితే కొన్ని గ్రామాల్లో కుల ప్రాతిపదికపై యీ ఎన్నిక జరిగింది. పరి కొన్ని గ్రామాల్లో విద్యావంతులైన యువకులు ఎన్నికైనారు. దుర్భరావకాశాలున్న గ్రామాల్లో ఉద్రిక్తతలను నివారించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈసారి ఎన్నికల్లో పెత్తందార్ల పలుకుబడి తగ్గినట్లు కనిపిస్తోంది. కరువు వల్ల ధనిక రైతాంగం వ్యాపారం కాంట్రాక్టులవంటివృత్తుల చేపట్టడంతో, ఎన్నికల కోట్లాటల్లో దిగితే అ వృత్తులు దెబ్బతింటాయనే భావంతో వారు యీ గొడవల్లో దిగటంలేదని తెలిసింది.

దానికి తోడు గ్రామ సర్పంచ్ పదవికి ప్రస్తుత మండల వ్యవస్థలో ఎలాటి ప్రాధాన్యం లేకపోవటంవల్ల, పంచాయితీల ఆర్థిక వనరులు, ప్రభుత్వం యిచ్చే నిధులు అంతంత మాత్రమే కావటంచేత, పండల ఎన్నికల కేసుల్లో యిరుక్కొని వుండటంవల్ల కూడా కొందరు పంచాయితీ ఎన్నికలపట్ల ఆసక్తి చూపటం లేదని తెలుస్తోంది.

పెంకటాంపల్లి గ్రామంలో పోటీ తీవ్రంగా వుండటంతో ఘర్షణలు జరుగకతయని గ్రామస్థులు భయపడుతున్నారు. జిల్లా కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ జె. సి. దివాకరరెడ్డి సోదరుడు శ్రీ జె. సి. ప్రభాకరరెడ్డి వీరైనన్ని గ్రామాల్లో ఏకగ్రీవ ఎన్నికలు జరపాలని ప్రయత్నించామని చెప్పారు. అయితే కొన్ని గ్రామాల అంతరంగిక పరిస్థితులవల్ల అది సాధ్యం కాలేదని ఆయన అన్నారు.

పుట్లూరు గ్రామ పంచాయితీ ఎన్నిక పాత కక్షల కారణంగా తీవ్రంగా వుండ వచ్చునని భావిస్తున్నారు. ఈనెల 2వ తేదీన తె.దే., కాంగ్రెస్ కార్యకర్తల మధ్య యీ గ్రామంలో జరిగిన ఘర్షణలో ఒకరి కాలిని గొడ్డలితో నరికారని తాడిపత్రి సి.ఐ. శ్రీ అబ్దుల్ రహమాన్ తెలిపాడు. కందిగోపుల గ్రామంలో నామినేషన్లు ఘట్టం తర్వాత బాంబులు వేసుకున్నారు.

గట్టి బందోబస్తు

జిల్లాలో మూడు దశలలో జరిగే పంచాయితీ ఎన్నికలకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు ఎస్.పి. శ్రీ దుర్గాప్రసాద్ తెలిపాడు.

పోలింగ్ జరిగే ప్రతి గ్రామంలో యిద్దరు పోలీసులను, ఉద్రిక్త ప్రాంతాలలో ఒక హెడ్ కానిస్టేబుల్, యిద్దరు కానిస్టేబుళ్లు, తీవ్ర ఉద్రిక్త ప్రాంతాలలో ఒక ఎస్.ఐ. నలుగురు పోలీసులను నియమిస్తున్నట్లు ఆయన తెలిపాడు. ప్రతి రెండు మండలాలకు ఒక ప్రత్యేక భద్రతా దళాన్ని ఏర్పాటు చేస్తున్నారు. (వి)

నంద్యాల మండలంలో 12 గ్రామాలు ఏకగ్రీవం

నంద్యాల, మార్చి 9:

నంద్యాల మండలంలో ఈ నెల 10వ తేదీన జరిగే గ్రామపంచాయితీ సర్పంచు, వార్డు సభ్యుల ఎన్నికల్లో నిరాగిల్ నామినేషన్లు క్రింద ఏకగ్రీవఎన్నికల్లోగడిచేముం మండలం ప్రస్తుతం అగ్రస్థానంలోవుంది.

ఈ మండలంలో మొత్తం 16 గ్రామ పంచాయితీలు వుండగా 12 గ్రామ పంచాయితీ సర్పంచుల ఎన్నిక ఏకగ్రీవంగా మిగిలిన 4 గ్రామపంచాయితీల్లో 1 గ్రామపంచాయితీ అయిన చింతకుంగూడు గ్రామ సర్పంచికి, వార్డుమెంబర్లకు నామినేషన్ చేసిన వారంతా గడువులోపలే అందరూ ఏకగ్రీవంగా పోటీ విరమించుకోవటంతో తిరిగి ఈగ్రామానికి చుట్టూ సమయంలో ఎన్నికలు నిర్వహించటం జరుగుతుంది మిగిలిన 3 గ్రామాల్లో గడిచేముల గ్రామపంచాయితీకి పోటీవుంది. ఇక్కడ శ్రీ బి. అక్కిరెడ్డి, శ్రీ పి. వెంకట సుబ్బారెడ్డి, అలాగే కరిమద్దెలకు శ్రీ ఎ. రామనారెడ్డి, శ్రీ యం. రామచంద్రారెడ్డి, శ్రీ యస్. సుంకిరెడ్డి మధ్య పోటీవుంది. గడిగరేవుల గ్రామపంచాయితీకి సర్పంచు పోటీకి ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు పడుతున్నారు. 1. సి. నాగిరెడ్డి, 2. రఘునాథరెడ్డి.

ఇదే గడిచేముం మండలంలో 12 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

1. కొర్రపొలూరు: శ్రీ వెంగళరెడ్డి 2. తె. బొల్లవరం: శ్రీ రోశిరెడ్డి, 3. యం కొట్టాల: శ్రీవెంకటేశ్వరరెడ్డి, 4. గనిగ్రామానికి: శ్రీ వెంకటప్రసాదు 5. యల్. కె. తాండ్: శ్రీ దేసుక నాయక్, 6. వందట్ల గ్రామానికి: శ్రీ రమణారెడ్డి, 7. కొర్రపుడ్డి: శ్రీ తిరుపంరెడ్డి, 8. తిప్పపాడు: శ్రీ శంకర్‌రెడ్డి, 9. దుర్వేశి: ప్రాన్సిస్, 10 చింతకూర్: శ్రీ రామిరెడ్డి, 11. భూజనూరు: శ్రీ కె. సుబ్బన్న, 12. కొనకవాయి గ్రామానికి: శ్రీతూషిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నంద్యాలకు సమీపమండలం అయిన మహానంది మండలం పేరు మహానంది మండలం, అన్ని ఆఫీసులూ తిమ్మాపురంలో వున్నాయి. శ్రీ మహానంది మండలంలో మొత్తం 9గ్రామపంచాయితీలు వుండగా అందులో 3 గ్రామ పంచాయితీలకు ఏకగ్రీవంగా ఎన్నిక జరగింది, మిగిలిన ఈ 6గ్రామాలకు పోటీజరుగుతుంది. ఈ రెవెన్యూ డివిజన్‌లో 50శాతానికి పైబడే ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఈక్రిందివారి మధ్య మహానంది మండలంలో పోటీ తీవ్రతరంగా వుంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

1 తిమ్మాపురంలో శ్రీ వి. వెంకట సుబ్బయ్య, శ్రీ బి. శంకరశర్మ, శ్రీ జి. నాగభూపాల్‌రెడ్డి, 2) గోపవరం: శ్రీ జిబులేసు, శ్రీ కృష్ణానందం, 3) గాజులపల్లి: శ్రీమతి బి. బాలమ్మ పకిరి శ్రీ మహాదేవరావు 4) పండిపల్లి: శ్రీ వి. వెంకటరెడ్డి, శ్రీ శంకర్‌రెడ్డి, 5) బొల్లవరం: శ్రీ పి. రంగయ్య, శ్రీ పి. కొండయ్య, శ్రీ తమ్మడపల్లి: శ్రీ బి. పుల్లయ్య, శ్రీ బి. పాపిరెడ్డి పోటీలో వున్నారు. బుక్కాపురం: శ్రీ జి. రామకృష్ణయ్య, జీతారామపురం: శ్రీ బి. శివరామిరెడ్డి, మరీదుపురం: శ్రీ కె. చంద్రశేఖరరెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

నంద్యాల రెవెన్యూ డివిజన్‌లోనిది మరియు నంద్యాలకు సమీప మండలమైన బండిఆత్మకూరు మండలంలో మొత్తం 15 గ్రామపంచాయితీలు వున్నాయి. ఇందులో సింగిల్‌నామినేషన్ క్రింద ఏకగ్రీవంగా 7 గ్రామపంచాయితీలకు అధ్యక్షులను ఎన్నుకున్నారు. వారు 1) జి.సి.పాలెం: శ్రీజి. విజయభాస్కర్, 2) ఎర్రగుంట్ల: శ్రీ యస్. వెంకటరమణారెడ్డి, 3) పరమబూరు: శ్రీ రేగటి వెంకటరంగారెడ్డి, 4) బోదనం: శ్రీయస్. చిన్నయ్య, 5) సింగవరం: శ్రీ యస్. మహబూబ్‌సాహెబ్, 6) రామాపురం: శ్రీమతి జి. లక్ష్మీదేవమ్మ. 7) కాకనూరుగ్రామం: శ్రీ నర్ల వీరారెడ్డి, ఎనిమిది గ్రామ పంచాయితీలకు పోటీవుంది.

1) నారాయణాపురం: శ్రీ ఈశ్వరయ్య చౌదరి, శ్రీ యం. లక్ష్మన్న. 2) లింగాపురం: శ్రీ ఎ. అంకన్న, శ్రీ జి. అరోగ్యం, శ్రీ కె. సుందరరావు. 3) పంతకొటూరు: శ్రీలతుపాల్‌రెడ్డి, శ్రీ పక్కీర్‌సాహెబ్, శ్రీ జి. భూమారెడ్డి, శ్రీ వి. రామిరెడ్డి, 4) పెద్దదేవలాపురం: శ్రీ ఎ. చిన్నఆంగిం, శ్రీ వై. బాలలింగన్న, 5) కడమల కాల్వ: శ్రీ నాగమద్దిలేటి: శ్రీ ఎ. బాలహుశేని: కె. సుబ్బలక్ష్మయ్య. 6) సోపమాయాపల్లి: శ్రీ కె. టి. రెడ్డి, శ్రీ వెంకటస్వామి, (7) రుద్రవరం:— శ్రీ చిన్నవీరారెడ్డి శ్రీ యస్.చెన్నయ్య, బి.రామకృష్ణారెడ్డి (8) బండిఆత్మకూరు:— శ్రీ బి. వెంకటసుబ్బారెడ్డి, శ్రీ సి.శివారెడ్డి, శ్రీ ఎ.నారాయణరెడ్డి, శ్రీ పోలిశెట్టి శ్రీ రామచంద్రారెడ్డి పోటీలో వున్నారు.

వాస్తవానికి ఈ పర్యాయం ఈ నంద్యాల రెవెన్యూ డివిజన్‌నందు విద్యుత్తు సరఫరా, పంటలకు కె. సి. కాల్వ, వైర్లుబిగించలేదు. దాపులా దరిద్రకరువు రైతులకు సమస్యలతో అంతకంటలు పూర్తిగా నాశనమైపోగా దీనికి తోడు ఈగ్రామపంచాయితీ అధ్యక్షుల ఎన్నికలు ఒక కంటకంగా అనాసక్తిగా రైతులకు తయారైంది. మరోవైపు బ్యాంకు డబ్బుల పకాలంలో రైతులకు అందక విత్తనాలు, రసాయనిక, క్రిమి సంహారకమందులు వున్నమటుకుగల పంటలకు చేసుకోలేకసరిమతమౌతున్న ఈక్లిష్ట పరిస్థితుల్లో రైతు వెన్ను విరిగింది. అనుకొన్నదేతడవుగా ఈ ఎన్నికలు నిర్వహించబడటం రైతులకు అంత ఆసక్తికరంగా లేదని కొందరు రైతులు చెబుతున్నారు. అయితే పార్టీ రహితంగా ఎన్నికలు నిర్వహించటం అధికంగా ఏకగ్రీవ ఎన్నికలకు దోహదం కల్గిందని అంటున్నారు.

"పంజాబ్‌లో ప్రజా ప్రభుత్వం యిప్పట్లో రాదు"

న్యూఢిల్లీ, మార్చి 9:

పంజాబ్‌లో ప్రజా ప్రభుత్వాన్ని యిప్పట్లో పునరుద్ధరించే అవకాశం లేదని ప్రభుత్వం స్పష్టంచేసింది.

రాష్ట్రంలో తీవ్రవాద కార్యకలాపాలు పెరుగుతున్న వస్థ్యా ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పే యోచన వుందా అని ప్రొఫెసర్ శ్రీ సి. లక్ష్మణ్ రాజ్యసభలో ప్రశ్నించాడు.

ఆ ప్రశ్నకు లిఖిత సమాధానమిస్తూ దేశ వ్యవహారాలు సహాయమంత్రి శ్రీ పి. చిదంబరం యింత త్వరలో పంజాబ్‌లో ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించే యోచనలేదని తిరస్కరించారు.

అవధులు దాటిన మూఢభక్తి : ఆరుగురి ఆత్మహత్య

బాంకాక్, మార్చి 9:

భక్తి మంచిదే. మూఢభక్తే ప్రమాదకరమైంది. బాంకాక్‌లోని ఒక కుటుంబంవారు దేవుడికిచ్చిన మాట మేరకు సామూహికంగా పూరి చేసుకుని ఆత్మహత్య చేసుకున్నారట.

బాంకాక్ శివార్లలో నివసించే సొంబై నిర్బ్రాహన్ యింటిలో ఆదివారం ఉదయం అతడు అతడి యిద్దరిభార్యలు, వారి ముగ్గురి సంతానం ఇంటిలోని ఒక దూలానికి ఉరివేసుకుని మరణించారని పోలీసులు తెలిపారు. తాము దేవుడికిచ్చిన మాటమేరకు ఉరిపోసుకుంటున్నామని, అది పూర్తిగా సంతోషదాయకమని వారు చీటీవ్రాసి పెట్టారట. రమను అడుగురిని కలిసి ఒకేసారి పూర్తిపెట్టవలసిందిగా వారు అచీటిలో కోరారు.

ఇపుడే వచ్చిన దుస్తులు
ఉగాది కొరకే.
CHERMA'S®
ఆబిడ్స్, హైదరాబాద్

STAFF SELECTION COMMISSION

INSPECTOR OF CENTRAL EXCISE, INCOME TAX ETC. EXAMINATION-1988.

No. 3/1/88-P&P. Staff Selection Commission will hold on Sunday, the 17th July, 1988, a combined competitive examination for recruitment to the posts as follows:

(A) Inspector of Central Excise in different Collectorate of Central Excise.
(B) Examiner (ordinary Grade) in Customs Houses at Bombay, Calcutta, Goa, Cochin, Madras and Vishakapetnam.
(C) Preventive Officer (ordinary Grade) in Customs Houses as mentioned in (B) above.
(D) Inspector of Income-Tax in different charge of the Commissioners of Income-Tax.
(E) Assistant Enforcement Officers in Directorate of Enforcement (FERA).
(F) Grade II of Delhi Administration Subordinate Service.

Scale of Pay for All Posts: Rs. 1640-2900 for posts from A to E and Rs. 1400-2300 for posts mentioned under category (F).

Age Limit: 20 to 25 years as on 1.8.1988 for posts at (A), (B) and (C) and 18 to 25 years as on 1.8.1988 for posts at (D), (E) and (F) of para-1 above.

Educational Qualifications: Degree of a recognised University. Candidates whose result is not declared by 1.8.1989, are NOT ELIGIBLE.

Vacancies: The firm number of vacancies has not yet been determined. Usual reservation for SC/ST and Ex-S and Departmental Candidates is available. Reservation for Orthopaedically Physically Handicapped is available for the posts of Income-Tax Inspectors only.

Fee: Rs. 28.00 only. No fee for SC/ST, P.H. and Ex-S. Fee can be paid in the shape of IPO/DD and Recruitment Fee Stamps.

Centres for Examination: The examination will be held at about 130 centres all over the country — as indicated in the detailed Notice.

Physical Standard: For the posts of Inspector of Central Excise and Preventive Officer.

i) For Male Candidates:
a) Height ..... 157.5 cms — Relaxable by 5 cms in the case of Garwalis, Assamese, Gorkhas, Naga-land Tribals and members of ST.
b) Chest .. 81 cms. (fully expanded with a minimum expansion of 5 cms.)
c) Physical Tests: Walking ..... 1600 Metres in 15 Minutes; Cycling ..... 8 Kms. in 30 Minutes.

ii) For Lady Candidates:
a) Height ..... 152 cms — Relaxable by 2.5 cms and weight by 2 Kgms. for Gorkhas, Assamese, Garwalies, Kumaon Region and Nagaland Tribals and members of ST.
b) Weight .. 48 Kgms.
c) Physical Tests: Walking ..... One Km. in 20 Minutes; Cycling ..... 3 Kms. in 25 Minutes.

Note: *One-eyed persons are not eligible for Recruitment to the posts of Inspector of Central Excise, Preventive Officer and Examiner (Ordinary Grade).*

Scheme of Examination: The examination shall consist of two parts:

i) PART-I: Written Examination will consist of tests as under:

Subjects	Questions	Marks	Time
1. General Intelligence	80	160	Composite Test 2-Hours & 400 marks
2. General English	40	80	
3. Arithmetical Ability	40	80	
4. General Awareness	40	80	

Note: *The question in all the four tests will be of 'Objective-Multiple-Choice Type'. Candidates will have to qualify in each of the four tests — minimum qualifying marks in any or all parts, to be fixed by the Commission.*

ii) PART-II: Personality Test: This will carry a maximum of 100 marks. Only those who qualify in the written Examination will be called for Personality Test.

Submission of Applications: Applications must be submitted in the prescribed form only. The form has been printed alongwith the Notice for the Examination in the Employment News dated 12.3.1988. Before submitting their applications, candidates must read carefully the detailed Notice for this Examination published in the Employment News/Rozgar Samachar dated 12.3.1988 and satisfy themselves that they fulfil all the conditions of eligibility prescribed for the examination. The last date for receipt of applications in the Commission's Office is 11.4.1988 (25th April, 1988 in the case of candidates residing in Assam, Meghalaya, Arunachal Pradesh, Mizoram, Manipur, Nagaland, Tripura, Sikkim, Ladhakh Division of Jammu & Kashmir State, Lahaul and Spiti District and Pangi Sub-Division of Chamba District of Himachal Pradesh, Andaman & Nicober Islands, or Lakshadweep and for candidates residing abroad).

davp 87/639

మా మీనుంచి మంచి ఎంపిక.

9% (పన్ను ఫ్రీ) NTPC 9% (TAX-FREE) and 13% POWER BONDS 13% (పన్ను రాయితీతో)

మీ మంచి గొప్ప నిర్ణయం.

9% (పన్ను ఫ్రీ) బాండ్లు ప్రత్యేక విశేషాలు.

- ఆదాయంపన్ను చెల్లించే అందరికీ ఎటువంటి పరిమితీ లేకుండా, ఆదాయపు పన్నునుంచి పన్ను మినహాయింపు.
- క్యుమ్యులేటివ్ పథకం క్రింద, మొత్తం పన్ను రూ. 1412/- వార్షిక రాబడి 14.12% ఇస్తూ.
- కొత్తి మొత్తాలు పెట్టుబడి పెట్టినవారి విషయంలో, బాండ్లను కేటాయించిన తేదీనుంచి 3 సంవత్సరాల తర్వాత, పాత సమాన ధరకు తిరిగి కొనుగోలు.
- 10 సంవత్సరాల తర్వాత, సమాన మొత్తం, తిరిగి చెల్లింపుకు అవకాశం.

9% (పన్ను ఫ్రీ) మరియు 13% బాండ్లు ఉమ్మడిగా విశేషాలు.

- పెట్టుబడి మొత్తం అంతకంటే సంపదపన్ను మినహాయింపు.
- డబ్బుయిచ్చేటప్పుడు ఆదాయపుపన్ను మినహాయించుకునే పద్ధతి లేదు.
- ధర్మాదాయ, దేవాదాయ ట్రస్టులకు ప్రత్యేక ఆదాయపుపన్ను సౌకర్యాలు.
- క్యుమ్యులేటివ్-నాన్ క్యుమ్యులేటివ్ అన్న రెండు పద్ధతుల్లో ఇష్టమొచ్చినదానిని ఎంపిక చేసుకోవచ్చు.
- క్యుమ్యులేటివ్ పథకం క్రింద, ఆరువేలకొకసారి చక్రవడ్డీ లెఖ్ఖకడతారు.
- నాన్ క్యుమ్యులేటివ్ పథకంలో, ముందు తారీఖులతో, ఇచ్చే బోనస్‌తో కలిపిన అర్ధ సంవత్సరం వడ్డీ వారంట్లను, ఆతేదీలలో డబ్బుచేసుకోవచ్చు.
- అర్హీ డబ్బు అందిన తేదీనుంచి వడ్డీ చెల్లిస్తారు.
- ఎన్‌డార్సు మొంటుతో బట్వాడా చేయటంద్వారా తేలికగా బదలాయించవచ్చు.
- బదలాయింపులో, స్టాంపు సుంకం మినహాయింపు.
- 7 పెద్ద స్టాక్ ఎక్స్ఛేంజిలలో నమోదుచేసుకుంటారు.
- కంపెనీ ఆస్తులతో పూర్తి హామీ.
- పెర్‌ఫార్మెన్సు గ్యారంటీలు, ఎర్నెస్టుమనీ, సెక్యూరిటీ డిపాజిట్లకు బదులుగా, ఎన్‌టిపిసి రీన్సు సెక్యూరిటీగా ఆమోదించింది.

13% బాండ్లు పన్నురాయితీలతో ప్రత్యేక విశేషాలు.

- 1961 ఐటి చట్టం 80 ఎల్ సెక్షన్ ప్రకారం ఆదాయపు పన్నునుంచి వడ్డీ మినహాయింపు.
- క్యుమ్యులేటివ్ పథకం క్రింద మొత్త వడ్డీ రూ. 1415/- వార్షిక రాబడి 20.21% ఇస్తూ.
- కొత్తి మొత్తాలు పెట్టుబడి పెట్టినవారి విషయంలో బాండ్లను కేటాయించిన 1 సంవత్సరం తర్వాత, వాటి సమాన ధరకు తిరిగి కొనుకోలు.
- 7 సంవత్సరాల తర్వాత, సమానమొత్తం తిరిగి చెల్లింపుకు అవకాశం.

మొత్త 400 కోట్ల రూపాయల మేరకు, ఒక్కొక్కటి రూ. 1000/- కొత్తవానికి 40,00,000 సెక్యూర్డ్ రిడీమబుల్ బాండ్ల విడుదల.

విడుదల ప్రారంభం ఇవేళే.

విడుదల మేనేజర్లు
ఎస్‌బిఐ క్యాపిటల్ మార్కెట్సు లిమిటెడ్ 208, మేకర్ టవర్స్, ఎ 10 ఫ్లోర్ కఫ్పెరేడ్, బొంబాయి-400 005
క్యాన్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ 9వ, పెందుల బిల్డింగ్, బాంక్‌షాయి వార్డ్, న్యూఢిల్లీ-110 001
NTPC నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్.
(భారత ప్రభుత్వ సంస్థ) నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ 55 లోధీ ఎస్టేట్, న్యూఢిల్లీ-110003

Sobhagya/60/88 Te

ఒలయించి యొనరించిన నరవర యప్రయము తన మనంబునకు గా
వారులకు నవి సేయునునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972

గెలుపు ఉభయులదీ

పట్టణాలలో వోటర్లు కాంగ్రెస్(ఐ)ని, గ్రామప్రాంతాల వారు తెలుగుదేశం పార్టీని అభిమానిస్తున్నారన్నది ఈ మధ్య కాలంలో జరిగిన ఎన్నికల ఫలితాలను విశ్లేషించిన వారి అభిప్రాయం. రాష్ట్రంలో 11 మున్సిపాలిటీలకు, రంగారెడ్డి జిల్లా ప్రజాపరిషత్‌కు, 32 మండలాలకి మొన్న జరిగిన ఎన్నికల ఫలితాలు కూడా ఇదే అభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి. ఆదివారం ఎన్నికలు జరిగిన 11 మున్సిపాలిటీలలో 7 మున్సిపాలిటీల ఛైయిర్మన్ పదవులను కాంగ్రెసు (ఐ) గెలుచుకుంది. మిగిలిన వాటిలో తె.దే.కు రెండు, బి.జె.పి.కి ఒకటి, ఇండిపెండెంట్లకు ఒక స్థానం లభించాయి. విశేషమేమంటే తె.దే.కు కంచుకోటగా చెప్పబడుతున్న రంగారెడ్డి జిల్లాలోని ఆరు పురపాలక సంఘాలకు ఎన్నికలు జరుగగా అధికార పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ఇక్కడ 5 స్థానాలు కాంగ్రెస్(ఐ)కి, ఒకటి బి.జె.పి.కి లభించాయి. జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్ ఎన్నికల విషయానికి వచ్చినపుడు తె.దే. అధికృత మరోసారి నిరూపితమయింది. గతంలో మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో కొన్ని చోట్ల ఛైయిర్మన్ పదవి ఒక పార్టీకి లభిస్తే, వార్డుల్లో అధికస్థానాలు ప్రత్యర్థి వర్గ పార్టీకి లభించాయి. దీనివల్ల ఆ మునిసిపాలిటీల నిర్వహణలో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతూ వచ్చాయి. ఈసారి మాత్రం అలాకాక కాంగ్రెస్ తాను గెలుచుకున్న ఏడు మున్సిపాలిటీలలోను వార్డులలోకూడా అధికస్థానాలు సంపాదించుకొని తన ఆధిక్యతను చూపించుకుంది. పోతే కూకట్‌పల్లిలో ఛైయిర్మన్ పదవిని బి.జె.పి. చేజిక్కించుకోగా, ఆ మున్సిపాలిటీలోని ఎక్కువ వార్డులలో కాంగ్రెస్‌వారు గెలుపొందడం గమనించదగింది. ప్రకాశం జిల్లాలోని కందుకూరు, వేటపాలెం మున్సిపాలిటీలలో కాంగ్రెస్(ఐ)ఓటుమికి ఆ పార్టీలోని అంతఃకలహాలు కారణమయ్యాయని చెబుతున్నారు. ఇంతవరకు రాష్ట్రంలో 106 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగగా 56 కాంగ్రెస్ (ఐ) చేతిలోను, 42 తె.దే. అధీనంలోను వున్నాయి. మూడుచోట్ల బి.జె.పి., రెండుచోట్ల మార్క్సిస్టులు, మరో మూడు మున్సిపాలిటీలు ఇండిపెండెంట్ల ఆధ్వర్యంలోను వున్నాయి.

ఎన్.జి.ఓ.లు, టీచర్లు, పట్టణ ప్రాంతాలలో పనిచేసే ఇతర ఉద్యోగులను తె.దే. దూరం చేసుకోవడంవల్లనే మున్సిపాలిటీలలో గెలవలేకపోయిందని పలువురి అభిప్రాయం. అలాగే కిలో రెండు రూపాయల బియ్యం పథకం, బలహీన వర్గాలకి గృహ నిర్మాణ పథకం వంటివి గ్రామస్థులను బాగా ఆకట్టుకోవడం, వీరి మద్దతు తె.దే.కు బాగా వుండడం వల్ల మండలాల ఎన్నికల్లో ఆ పార్టీ మంచి మెజారిటీతో తన ఆధిక్యతను నిలుపుకొనగలిగిందని భావించాలి. దీనిని బట్టి ఈ మున్సిపల్, మండల ప్రజాపరిషత్ ఎన్నికలను కాంగ్రెస్ (ఐ), తె.దే.లకు రెంటికీ విజయంగా చెప్పుకోవచ్చు. ప్రచారం సందర్భంలో ఉద్రిక్తతలు పెరిగి విద్యామంత్రి మేనల్లుడి హత్య వంటి కొన్ని సంఘటనలను మినహాయిస్తే మొత్తం మీద ప్రశాంతంగానే ఎన్నికలు జరిగిపోయాయి. రానున్న పంచాయతీ ఎన్నికలు కూడా ఇదే విధంగా సాఫీగా జరిగిపోగలవని ఆశించాలి. గెలుపొందినవారు ఏ పార్టీకి చెందిన వారైనా ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అందరిని కలుపుకొని అభివృద్ధి పనులు అమలు జరిగే కృషి జరపగలరని భావించాలి.

శోచనీయం

సుమారు నెలరోజులుగా సమ్మె జరుపుతున్న ఢిల్లీ న్యాయవాదులు సోమవారంనాడు సుప్రీమ్‌కోర్టులో ప్రవర్తించిన తీరు గర్హనీయమనటంలో సందేహంలేదు. విధులకు హాజరుకాదలచిన కొందరు సీనియర్ న్యాయవాదులను వారు అడ్డగించటమేకాక వారిమీద చేయిచేసుకున్నారనీ, ఈ సందర్భంగా సుప్రీమ్‌కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ మురళీధర్ భండారే మోచేతిఎముక విరిగిందనీ వార్తలు వెలువడ్డాయి. సుప్రీమ్‌కోర్టు న్యాయవాదుల సంఘం కార్యదర్శి శ్రీ జి.కె. బన్సాల్‌ని కూడా సమ్మెలో పాల్గొంటున్న న్యాయవాదులు దుర్భాషలాడి, ఆయనమీద సైతం దౌర్జన్యం జరిపారట. విచిత్రమేమంటే న్యాయవాదుల నిరవధికసమ్మెకి మద్దతు ఇస్తున్న భారతీయ జనతాపార్టీ నాయకుడు ప్రముఖ న్యాయవాది శ్రీ రామ్ జెఠ్మలానీనికూడా సమ్మెదారులు ప్రధాన న్యాయమూర్తి కోర్టులో ప్రవేశించనివ్వలేదు. వీరి దౌర్జన్యకాండకు నిరసనగా శ్రీ జెఠ్మలానీ కొంతసేపు ధర్నాజరిపి, ఆ తరువాత అక్కడనుంచి నిష్క్రమించారుట. ఢిల్లీ న్యాయవాదుల ప్రవర్తన వారు కొనసాగిస్తున్న సమ్మెను అప్రతిష్టపాలు చేయడమేకాక, చట్టబద్ధమైన పాలనను కోరుకునే వారందరికీ ఏవగింపు కలిగిస్తున్నదంటే అతిశయోక్తికాదు.

ఢిల్లీ న్యాయవాదుల సమ్మె కొనసాగుతూండటానికి సుప్రీమ్‌కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుని ఎన్నికవ్యవహారం, ఆ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెసు (ఐ)-భారతీయజనతాపార్టీల మధ్య పోటీ ప్రధాన కారణాలుగా పనిచేస్తున్నాయనీ, శ్రీమతి కిరణ్‌బేడీని సస్పెండ్‌చెయ్యాలన్న డిమాండ్ ఇప్పుడు అప్రధానమైపోయిందని, ఇటీవల పరిణామాలు స్పష్టం చేశాయి. సుప్రీమ్ కోర్టు న్యాయవాదుల సంఘం ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ భండారే కాంగ్రెసు(ఐ) ఎం.పి. కూడాను. ఆయనకు న్యాయశాఖ మంత్రిపదవి లభించవచ్చునని కొంతకాలం క్రితం ఊహాకల్పనలు జరిగాయి. ఇది గిట్టని కాంగ్రెసు(ఐ) నాయకులు కొందరు ఇంతకు మునుపు దౌర్జన్యకాండను రెచ్చగొట్టినట్లు కొందరు వ్యాఖ్యాతలు అంటున్నారు. ఏదిఏమైనా చట్టబద్ధమైనపాలన కొనసాగడానికి తోడ్పడవలసిన న్యాయవాదులే దౌర్జన్యకాండకు పాల్పడటం విచారకరం. విధులకు హాజరు కాదలచిన న్యాయవాదులకు, కక్షిదారులకు రక్షణ కల్పిస్తామని ప్రధాన న్యాయమూర్తి శ్రీ పాఠక్ అభయం ఇవ్వడం ముదావహం.



నైతిక విలువలపట్ల నిర్లక్ష్యధోరణి

ఏడున్నర సంవత్సరాల క్రితం మీరట్ జిల్లాలోని భాగవతలో పోలీసుల మద్దుడు వ్యక్తులను. ఈశ్వర్ సింగ్ త్యాగి, సురేంద్రసింగ్, రాజేంద్ర గౌడ్-నిర్దాక్షిణ్యంగా కాల్చివేసి ఐదు నెలల గర్భవతియైన త్యాగి భార్య మాయను భాగవత్ వీధుల్లో నగ్నంగా పూరేగించి, పోలీస్ స్టేషన్‌లో బలాత్కరించిన సంఘటన దేశాన్ని అరోజుల్లో తలకిందులాడించింది. గత నెలలో బులాంద్‌శహర్ సెషన్స్ జడ్జి యీ సంఘటనకు దాయ్యైన అడుగుపోలీసు అధికారులకు మరణశిక్ష విధిస్తూ "యీ సంఘటన రాతి యుగానాటి నియంతల పాలనలో పోలీసులందమనకాండను ప్రజలదయ,ఏయ స్థితిని జ్ఞప్తికి తెస్తున్నదని పేర్కొంటూ" సమాజం మనుగడ సాగించాలంటే ఇటువంటి దుర్మార్గులను నిర్మూలించవలసిందేనని నొక్కి చెప్పాడు.

అయితే విచిత్రమయిన విషయమేమిటంటే ఉత్తర ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం యీ తీర్పుని అమలుపరచకుండ హైకోర్టుకు అప్పీలు చేసుకోవడానికి ఆలోచిస్తున్నది.

1986 జనవరి25-నిజ్రవరి4 తారీఖుల మధ్య హాపాట్ నుంచి, ప్రమాదకరమైనవిగా భావించి, ఉపసంహరించబడిన మందులను రోగులకు యివ్వడం ద్వారా బొంబాయిలోని కెఇఎ ఆసుపత్రిలో పదముగ్గురు వ్యక్తులు మరణించారు. ఈ దుర్మరణాలు పైబొంబాయిసగరంలో ఆందోళన చెలరేగింది. రాష్ట్ర ప్రభుత్వ న్యాయమూర్తి లాంటిన్ అధ్యక్షతన విచారణ సంఘాన్ని నియమించింది.

పదిహేను నెలల తర్వాత సమర్పించబడిన యీ నివేదిక పై సంఘటనకు రాష్ట్ర ఆరోగ్య మంత్రులు, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది ప్రత్యక్షంగా బాధ్యులని పేర్కొన్నది. వీరంతా లక్షలకి పాల్పడి ప్రజల ప్రాణాలతో హంతకులుగా వ్యవహరించారని న్యాయమూర్తి పాత్ర ధారాలతోసహా నిరూపించడం జరిగింది.

కాని యీ నివేదికను కాగితపు ముక్కలుచేయరంగాని, బహిర్గతం చేయరంగాని జరుగలేదు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయడానికి కూడ యిష్టపడటంలేదు.

ఎందుకని యిలా జరుగుతున్నది? ప్రజల ప్రాణాలు రక్షించవలసిన వైద్యులు పక్కకి మందులను రోగులకు యిస్తూ వారి ప్రాణాలు హరించే రాక్షసులుగా ఎందుకు మారుతున్నారు? కాంతి భద్రతలు పరిరక్షించవలసిన పోలీసు అధికారులు సమాజంలో భయభ్రాంతులను ఎందుకు రేపుతున్నారు?

మనం ఏర్పరచుకున్న రాజకీయ వ్యవస్థ ఇందుకు కారణమా? లేక మన చట్టాలు లోపభూయిష్టంగా తయారవుతున్నాయా! ఖాదీ గ్రామోద్యోగ భవన్, మన రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగాలలో శ్రేష్ఠమైన ఆదర్శ ప్రాయమైన రాజ్యాంగాలలో వొకటి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఆశయాలు దాసోందుకు సైతం వెనుకాడని మహా పురుషులు ప్రముఖులే, ఎంతో యోచనతో వ్రాసిన గ్రంథమది. అలాగే మారుతున్న వ్యవస్థను దృష్టిలో వుంచుకుని చేసిన చట్టాలు, శాసనాలు కొన్ని రాజకీయ పార్టీలు వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం కారణంగా చట్టాలు అమలుపరచరాదనడం కోవ నీయమే అవుతుంది.

కాని యీనాడు మన కళ్ళముందు జరుగుతున్న సంఘటనలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. ఇటీవల తమిళనాడు శాసనసభలో ప్రజాప్రతినిధులు వొకరి వొకరు దుర్భాషలాడుకుంటూ, కొట్టుకునే స్థాయికి దిగజారిపోయారు. పంజాబ్‌లోను, తమిళనాడులోను శాసనసభ్యులు జాతీయపతాకాన్ని బహిరంగంగా తగలబెట్టేందుకు పూనుకున్నారు. ఈనాడు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి కొద్ది నెలల క్రితమే దేశద్రోహ చర్యలకు పాల్పడుతున్నారంటూ పోలీసుల రికార్డుల్లో నమోదయింది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ప్రాథమికంగా రుజువయిందని రాష్ట్ర హైకోర్టు తీర్పు యిచ్చింది. అయితే హైకోర్టు తీర్పు కన్నా ప్రజల తీర్పే తనకు ముఖ్యమని, ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

పరిపాలనా యంత్రాంగాన్ని తీర్చిదిద్దవలసిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు యీవిధంగా ప్రవర్తిస్తుంటే ప్రభుత్వ యంత్రాంగాన్ని నడిపే అధికారులు నిర్లక్ష్య ధోరణిని చూపడంలో ఆశ్చర్యం లేదు.. భాగల్‌పూర్, భాగవత్ బెర్సీ సంఘటనలు పునరావృతం అయితే దిగ్భ్రాంతి చెందనవసరం లేదు.

"మనం క్రమశిక్షణను, శాసనాలను పాటించం...నైతిక సూత్రాలను అనుసరించం...సామాజిక స్పృహ చూపం...ప్రజాభిప్రాయాలను మన్నించం... అవినీతిని సహనంతో భరించడమేకాదు. నాయకత్వపు లక్షణాలలో వొకటిగ భావిస్తాం..." ఈ మాటలు ప్రధాని రాజీవ్‌గాంధి కాంగ్రెస్ శతాబ్ది సమారోత్సవ సభలో ఆవేదనతో పేర్కొన్నారు.

"భారతమాత సేవ అంటే కోట్లాది జనసేవే! పేదరిక నిర్మూలనే లక్ష్యం... అమాయకత్వాన్ని, అంటువ్యాధులను, అవకాశాల్లో అసమానత్వాన్ని అంతమొందించడం... ప్రతి ఒక్కరి కంటి నీటిని తుడిచివెయ్యాలనే మహాత్ముని కోరిక...అది మనకు సాధ్యం కాకపోవచ్చు... కాని అది జరగవలసిన కాలం, కష్టిష్టం, దాదాపు వున్నంత కాలం మన లక్ష్యం చేరవేరవలసిందే!" స్వాతంత్ర్యం సిద్ధించిన క్షణాన జవహర్‌లాల్ మాటలు, యీనాటికీ వర్తిస్తాయి...

ఈనాడు వ్యక్తులలో నిజాయితీ లోపిస్తున్నది... సేవాభావం కడవలు పోతున్నది... అయ్యవారు పవిత్రమనంకరించినవారు పలువురు వివాదాస్పదమైన ఆరోపణలకు గురి అవుతున్నారు... ఆరోపణలు రుజువయినా - రాజీనామా యివ్వడానికి నిరాకరిస్తున్నారు...న్యాయవ్యవస్థకు, శాసనయంత్రాంగానికి మధ్య భేదాలు పొడసూపుతున్నాయి... ప్రభుత్వం న్యాయవ్యవస్థ పట్ల చూపవలసిన గౌరవం చూపడంలేదు...

ఆర్థిక పురోగతిని పాటించాలంటే మానవత విలువలు త్రిప్రోకారిత్వం వలసిందేనా? ఈ ప్రశ్న మేధావివర్గాన్ని కలవర పెడుతున్నది. తమ హక్కులను పరిరక్షించుకోవడానికి [illegible] పంక్తిన పరిస్థితిలో [illegible] వరకూ దక్కుంటు మేకవన్నె పులులవంటి నాయకులు అనేక రంగుని ప్రజలు గుర్తిస్తున్నారు. అలాగే పప్పెలు, బండలు అంటూ అంధోళనను ప్రోత్సహించే వారికి ప్రజలు సానుభూతి లభించడంలేదు..

మహారాష్ట్ర హైకోర్టు వెంటనే కమీషన్ నివేదికను శాసనసభ ముందుంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.. ప్రజలు తలచుకుంటే ఏ పని అయినా సాధించగలరు అనడానికిదొక ఉదాహరణ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే ప్రభుత్వాన్ని స్థాపించగలరు.. పడగొట్టగలరు కూడ..వారి సహనాన్ని, ఓర్పుని పరీక్షించాలని చూస్తే అది వారి మూర్ఖత్వమే అవుతుంది..

- చిలకమర్రి సత్యనారాయణ

లేఖలు

నిషేధించాలి

అర్యా, జూదం, మద్యపానంకారణంగా దౌర్యం మంగళసూత్రాల్ని కూడా అమ్ముకుంటున్నాడు. త్రాగుడు, జూదం (పేకాట)వల్ల కొట్లాటలు,మానభంగాలు, ఏక్సిడెంట్లు, ఇతర నేరాలు పెరుగుతున్నవి. ప్రతి గ్రామంలోను పట్టణంలోను జూదగృహాలు, సారా దుకాణాలు పెరిపాలు. ప్రస్తుతం త్రాగుడు, పేకాట తెలియనివాళ్ళు పంఘంలో వేళ్ళిపాళ్ళుగా భావించబడుతున్నారు. చివరకు విద్యార్థులు కూడా బ్రాందీ విస్కీలకు అలవాటుపడుచున్నారు. జూదం, త్రాగుడు వల్ల సామాన్య ప్రజలు దాదాపు దుర్భర జీవితం గడుపుతున్నారు. తమిళనాడు, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాలు మద్యపానాన్ని నిషేధించాయి. మన ప్రభుత్వం కూడా ప్రతి గ్రామంలోను, పట్టణంలోను పేకదస్తాల అమ్మకం నిషేధించాలి. బ్రాందీ, సారా దుకాణాలకు లైసెన్సులు రద్దు చేయాలి. పోలీసు యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేసి జూదాన్ని, మద్యపానాన్ని యుద్ధ ప్రాతిపదికపై నిషేధించాలి.

పి. గంగునాయుడు, బలగ, (శ్రీకాకుళం)

బుజ్జిబాబు ప్రేమాయణం

అర్యా, ఏన్నో విశేషాంతో ఉన్నయాన్నే మార్కెట్‌లోనికి వస్తున్న ఆంధ్రపత్రికలో ప్రతిరోజూ సీరియల్‌గా ప్రచురించబడుతున్న రావినూతల శివప్రసాదన్ గారు రచించిన "బుజ్జిబాబు ప్రేమాయణం" చాలా ఇంట్రస్టుగా ఉన్నది.

జి. విజయకుమార్, నరసింహనగర్, మచిలీపట్నం 2, పిన్.521 002

ఉత్తరకాండ

యామిజాల పద్మనాభస్వామి

సర్గ 81

సమహార్తా దుపక్రమ్య
దేవర్షి రమిత ప్రభః
స్వమాశ్రమం శిష్యవృతః
ప్రహర్త స్వస్వవర్తత 1

కొంతసేపయాక అశ్రమంలోపల జరిగిన దారుణ కృత్యం శిష్యుడివల్ల విని ఆ దేవర్షి శిష్యులంతో కలిసి అరిదారదు మరింత మందుతూ తిరిగి ఆశ్రమానికి వచ్చాడు.

సోఽపశ్య దరణాం దీనాం
రజసా సమభిప్లుతాం
జ్యోత్స్నామివ గ్రహగ్రస్తాం
ప్రత్యుపేత విరాజితామ్ 2

మూతాడు మూసుర్చి, ధూళిధూసరిత గాత్రియై కళాకాంతి లేక దీనావస్థకి రూపై ఉన్నది. ఉదయకాలమందు వెలుగుమాసి గ్రహంపట్టి వెంవెలాడుతూన్న చెన్నెలా ఉన్నది.

తస్యరోష స్సమభవత్
ప్రహర్తస్య విశేషతః
నిర్దహన్నివ లోకాన్ త్రీన్
శిష్యాం శ్చైవదుదావహ 3

ఆ అవస్థకి రోషంకలగడం ఆశ్చర్యం. అసహజంకాదు. పైగా అరిదారోపలమంత పెరుగుతూంది. మూర్లోకాలనూ బూడిదచేస్తాడా అన్నట్టున్నాడు. శిష్యులను చూసి అన్నాడు భార్గవ మహర్షి.

(సశేషం)

నిత్యభారతం

విస్టిలర్ రావణుడట
వించర్కా రాక్షసుడట
ఆంధ్రాను ముంచి వేస్తారట
అయ్యారే అంతా స్వాహా ఆట!

జలగంవారి మాటలు
జగడాలమారి పాటలు
జనులకు కాలక్షేపం మూటలు
జర్కులిచ్చే సయ్యాటలు!

భళే రాజకీయాలు
భళీరే చమత్కారాలు
దింతటివాడు రావణుడు
ఏపాటివాడు ఎన్టీరాముడు!

-శ్రీరమేశ

దాట వేసారు కాని.

ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీని ఇటీవల కొందరు పత్రికా రచయితలు శ్రీమతి జయలలిత శ్రీ ఎం.జి.ఆర్. మరణించినప్పుడు సతీసహగమనం చేయాలని అనుకొన్నట్లు వచ్చిన వార్త గురించి వ్యాఖ్యానించమని అడిగితే, ఆ విషయం తమకు తెలియదని ఆ వార్త గురించి తాముచదవలేదనిఅన్నారట.

ఏన్నోపత్రికలు ఆ వార్త గురించి వేసాయి కదా! మీరు పత్రికలను చూడరా? అని ప్రశ్నిస్తే ఎందుకు చూడను? అయినా పత్రికలలో రాసిన వాటినన్నీ ఎవరైనా నమ్ముతారా? అని ఎదురు ప్రశ్నించారట రాజీవ్‌గాంధీగారు.

త్రిపురలో జరుగుతున్న పరిణామాల గురించి పత్రికలలో వచ్చే వార్తలను మీరునమ్మకంగాచూస్తున్నప్పుడే ఈ సతి వార్తపై అపనమ్మకంగా ఉండడం ఏమన్నా సబబుగా ఉందా అని కొందరు పత్రికా రచయితలు నిలదీసినప్పుడు శ్రీగాంధీ నర్మగర్భాని నా ఉద్దేశ్యం అది కాదు. పత్రికలను నమ్మడం కొన్ని సందర్భాలలో కష్టంకదా! అని అన్నారట. ఆతరువాత నవ్వేసి ఊరుకున్నారట.

అంతేకాని సతిగురించి నాయకురాలిగా చలామణి అవుతున్న ఒక వ్యక్తి అలా ప్రకటించవచ్చా అన్న విషయం గురించి అసలు పట్టించుకోలేదట!

- వంశీకృష్ణ

సీరియల్ బుజ్జిబాబు ప్రేమాయణం

రావినూతల సువర్చనన్

[గత సంచిక తరువాయి]

49 బుజ్జిబాబులో వణుకు మొదలయింది.

ఆమె చెప్తున్నవైపుగా మరోసారి చూశాడు.

ఆమెవేసే ప్రతి అడుగూ తన గుండెమీదే వేస్తున్నట్టు వీలయ్యాడు.

"ఏం భయంగా వుందా?" వ్యంగ్యంగా అన్నాడు సాగర్.

"భ! భయం ఎందుకు!" నిటారుగా నిల్చున్నాడు బుజ్జిబాబు.

"మరైతే అంత్యం ఎందుకు చెప్పు!"

ధైర్యంగా నాలుగడుగులు వేశాడు బుజ్జిబాబు.

"బుజ్జీ! ఇంకొక్కసారి ఆలోచించరా!" నీరసంగా అన్నాడు రవీంద్ర, అతనికి బుజ్జిబాబు చెప్తుంటే చేతకాక పురోసురోకి చెప్తున్నట్టు అనిపించింది.

"భ! ఏవిటి నీ గోల?" విసుక్కున్నాడు సాగర్.

"అదికాదురా సాగర్! బుజ్జిగాడు మన చిన్ననాటి ప్రాణస్నేహితుడు. ఆ బంధంతో కాదపోయినా వాడు అమాయకంగా మనల్ని నందలు పంపలిచ్చి మేపుతున్నాడు. కనీసం ఆ విశ్వాసంతోనైనా వాణ్ని ఆదరా!" వేడుకున్నాడు రవీంద్ర.

"అంటే... వాడిమీద నాకు ప్రేమాభిమానాలు లేవంటావా?...? కఠినంగా అన్నాడు సాగర్. రవీంద్ర మరి మాట్లాడలేదు.

"బుజ్జీ!... నీ ఇష్టం! నువ్వంతగా బతిమాలాడని చెప్పాను. నీకిష్టం లేకపోతే తిరిగొచ్చెయ్యి. తర్వాత మీరంతా కలిసి నన్ను బ్లేమ్‌చేస్తే చూడరోను!" అన్నాడు సాగర్ తీక్షణంగా.

"భ! భ! అదేంలేదురా!" అంటూ ధైర్యంగా ముందుకి నడిచాడు బుజ్జిబాబు.

రవీంద్ర మౌనంగా వెళ్ళిపోయాడు అక్కడ్నుంచి.

సాగర్ కొంతసేపు అలాగే నిల్చుని, బుజ్జిబాబు హాస్టల్‌కెళ్లాక అక్కణ్ణించి కదిలాడు.

* * *

ఆ రాత్రి రవీంద్రకి కంటిమీదికి కునుకురాలేదు. ఒకవేళ క్షణం చెప్పకుండా నర్మద బుజ్జిబాబుని వెప్పుతీసుకుని దాదుతున్నట్టు ఒకటే పీడకలలు.

సాగర్ మాత్రం నిశ్చింతగా పడుకున్నాడు.

అయితే అర్థరాత్రి మాట్లాడుకోలేదు రాత్రంతా.

ధారంగా తెల్లవారింది.

ఎప్పటికన్నా అరగంటముందే వెళ్ళాడు రవీంద్ర కాలేజీకి. ఎప్పటిలా సాగర్ సైకిల్‌మీద డబుల్స్ వెళ్ళలేదు. తనే బస్సులో వెళ్ళాడు. అదేం అని సాగర్ అడగనూ లేదు.

అయితే ఆరోజు బుజ్జిబాబు కాలేజీకి రాలేదు.

రవీంద్ర హడిలిపోయాడు.

సాగర్ మొహం అదోలా అయిపోయింది.

నర్మద మాత్రం ఎప్పటిలా రాయల్‌గా వచ్చి, స్కూటర్ పార్కుచేసి, హుందాగా క్లాస్‌కేసి వెళ్ళిపోయింది.

కోపం మాట మర్చిపోయిన రవీంద్ర.

"అదేయ్! సాగర్, బుజ్జిగాడు రాలేదురా!" అన్నాడు దిగులుగా.

"అదే చూస్తున్నాను!" ఏదో ఆలోచిస్తూ అన్నాడు సాగర్.

"బుజ్జివాళ్ళింటికెళ్ళి చూద్దామా?"

"ఒద్దు!... రేపురూపా రాకపోతే చూద్దాం!" అన్నాడు సాగర్.

ఇద్దరూ క్లాసులో కెళ్ళిపోయారు.

అయితే ఇద్దరి మనసులూ అక్కడ లేవు.

ఎలాగో కాలేజీ అయించనిపించి బైటికొచ్చారు.

"ఒకవేళ బుజ్జిగాణ్ణి నర్మద చెంపచెర్వో, దావచెర్వో కొడితే తమాటికి తెలిసిపోదూ మనవాళ్ళకి?" అన్నాడు రవీంద్ర.

"తెలుస్తుంది. అయినా చెంపచెల్ల కొట్టడం అంటే అంత తేలికమనుకున్నావా? అందులోనూ బుజ్జిగాణ్ణి!... ఈ సంగతి తెలిస్తే వాళ్ళ నాన్నదా అక్కచ్చెల్లెళ్ళు, వాళ్ళ దాన్ని వచ్చి ఈ సోకాల్డ్ హీరోయిన్‌ని నలుగుర్లో పట్టుకుని ఎత్తి బాదేస్తుంది!" చెప్పగా నవ్వుతూ అన్నాడు సాగర్.

కాస్త తేరుకున్నాడు రవీంద్ర.

అయితే నర్మాను, ఆ మర్నాటూహూనా బుజ్జిబాబు కాలేజీకి రాలేదు.

ఈసారి సాగర్‌కికూడా అనుమానం వచ్చింది.

బుజ్జిబాబు దావుచెప్పులుని కొంపలో పడుకున్నాడేమో అని. అయితే తన అనుమానాన్ని బైటపెట్టలేదు.

"పోనీ ఇంటికి ఒకసారి ఫోన్‌చేద్దాంలా?" అన్నాడు రవీంద్ర.

"సరే" అన్నాడు సాగర్.

ఆ సాయంత్రం బుజ్జిబాబు ఇంటికి ఫోన్‌చేశాడు సాగర్.

[రేపటి సంచికలో]

కట్నంకోసం భార్యను చంపాడు

కరీంనగర్, మార్చి 9 : కరీంనగర్ హుజూరాబాద్ పోలీసుస్టేషనుపరిధిలో ఉప్పూరు గ్రామంలో కట్నంఅశపై పెండ్లి చేసుకునేందుకు తయారైన వెంకటేశ్వర్లు తన భార్య శారదను వదిలివైపు కారణం కారకుడైనాడు. ఇంట్లోకి వెళ్ళేసరికి శారదని చంపే ప్రయత్నం చేస్తున్నాడని వాడు తెలిపాడు.

వెంకటేశ్వర్లుకు అరు సంవత్సరాల క్రితం మూసం శారద అనే యువతితో వివాహం జరిగింది. కాగా శారదకు విదాకులు ఇవ్వకుండా 50 వేల రూపాయలు కట్నంలో పెళ్ళి చేసుకుంటామని చెప్పి శారదను విదాకులు ఇవ్వవలసిందిగా వత్తిడి చేసేవాడని శారద తల్లిదండ్రులు ఆరోపించారు. మార్చి ఒకటవ తేదీ రాత్రి భార్యాభర్తలిద్దరూ ఘర్షణ పడ్డారని, ఆ ఘర్షణ విన్న ఇరుగు పొరుగు వారు ఇంట్లోకి వెళ్ళేసరికి శారదని చంపే ప్రయత్నం చేస్తున్నాడని వారు తెలిపారు.

అదేరాత్రి 2 గంటల ప్రాంతంలో ఆమెకింద పడికొట్టుకుంటుండగా అరుపులు విని ఇరుగుపొరుగువారు అక్కడికి వెళ్ళే సరికి చావుబ్రతుకుల మధ్య కొట్టుకుంటున్న శారద వారికి ఏదో చెప్పాలని ప్రయత్నం చేసి ఆ మాటలు బయటికి వెళ్ళకముందే కన్నుమూసింది. శారదకు విషం పెట్టి ఒక ప్యూహం ప్రకారం చంపాడనీ చట్ట ప్రకారం నిందితుడిపై చర్యతీసుకోవాలని శారద తండ్రి శ్రీ రామనీడు ప్రభుత్వాన్ని కోరారు.

హుజూరాబాద్ ఎస్.ఐ. శ్రీ రామయ్య కేసునమోదు చేసుకొని నిందితుడు వెంకటేశ్వర్లును కస్టడీలోకి తీసుకున్నారు.

పెరవలి మండలంలో పంచాయితీ పాలకులకు పోటీదార్లు

పెరవలి, మార్చి 9 : పెరవలి గ్రామపంచాయితీ ఎన్నికల హడావుడి. గోదావరి పల్లపునిటి, తెంపాలు, చేనర్లు, విద్యుద్దీపాలంకరణలతో ఎన్నో అర్భాటాలతో రకరకాలుగా వారికి కేటాయించిన గుర్తులను ఓటర్లకు తెలియజేస్తూ, మనుపెన్నడూ చేసనివిధంగా ప్రచారం జరుగుతోంది.

మండలంలోని 17గ్రామాలలో పల్లకులవారిపాలెంలో సర్పంచ్ పదవికి పోటీలోఉండగా, 12వార్డులకు 29మంది పోటీలో ఉన్నారు.

కాపవరంలో శ్రీ కొమ్మిశెట్టి వెంకట కృష్ణారావు, శ్రీ మల్లంపల్లి కృష్ణారావు, శ్రీ నెల్ల సుందర్రావులు సర్పంచ్ పదవికి, 8వార్డులకు 18మంది పోటీ చేస్తున్నారు.

ఎస్.సి.లకు కేటాయించిన కొత్తపల్లిలో శ్రీ ఏలూరి నరసింహమూర్తి, శ్రీ వేళంగి సూర్యారావులు సర్పంచ్ పదవికి, 6వార్డులకు 11మంది పోటీ పడుతున్నారు.

ముక్కామలలో ముద్దిపాటి శ్రీరామమూర్తి, శ్రీ పేంద్రవెంకన్నలు సర్పంచ్ పదవికి 3వార్డులకు 6గురు పోటీ చేస్తున్నారు.

పుంచపల్లిలో శ్రీ ఆసం శ్రీరాములు, శ్రీ కోసూరిబుచ్చరాజు, శ్రీ గనేబిల్లిదుర్గులు, శ్రీ గాదిరాజు సత్యనారాయణరాజు, శ్రీ రాపాక ప్రభాకర్‌లు సర్పంచ్ పదవికి 4వార్డులకు 8మంది సభ్యులుపోటీలో వున్నారు.

షెడ్యూల్డు తరగతులకు కేటాయించిన అన్నవరప్పాడులో శ్రీ వసంతాడ వెంకన్న, శ్రీ దుంప్రు సత్యనారాయణ సర్పంచ్ పదవికి, 8వార్డులకు 16 మంది రంగంలో ఉండగా వీరిలో ఒక వార్డులో అన్నదమ్ములు పోటీపడటం విశేషం.

మల్లేశ్వరం ప్రస్తుత ఉపసర్పంచ్ శ్రీ కోటిబల్లి మురళీకృష్ణ, శ్రీ నేదునూరి గంగరాజులు సర్పంచ్ పదవికి రిక్రాయిలో గట్టిపోటీ జరుగుతోంది. 12 వార్డుల మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తడింపాడులో ప్రస్తుత సర్పంచ్ శ్రీ పలాదిసూరన్న, శ్రీ గుబగోయిం విశేకానందస్వామి సర్పంచ్ పదవికి 8వార్డులకుగాను 10మంది పోటీలో ఉన్నారు.

పి.పేమవరంలో శ్రీపవాల తాతారెడ్డి శ్రీ పదాల సత్యనారాయణరెడ్డి, శ్రీ పేడపాటి రామకృష్ణారెడ్డి, శ్రీ పి. విజయ్ కుమార్ తోషి సర్పంచ్‌పదవికి 2 వార్డులకు 5మంది పోటీలోఉన్నారు.

ఈ మండలంలో 16గ్రామసర్పంచ్ పదవులకు 41 మంది, 108 వార్డులకు 251 మంది పోటీలో ఉన్నట్లు; 75 వార్డులకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు; 3 వార్డులకు ఎవరూ నామినేషన్ వేయలేదని పెరవలి మండల ఎన్నికల అధికారి శ్రీ కె. కృష్ణమూర్తి చెప్పారు. (నవా)

మృత్యువు తలంపు లేనివాడే మహర్షి

పాలకొల్లు, మార్చి 9: భారతీయుల ప్రాచీన గ్రంథాలైన వేదాలలో చెప్పబడినవిషయాన్ని చూచిన అధునిక మహర్షి అడుగాదల రమణుడు, ఆయన జీవిత విధానం ద్వారా శాస్త్రాలలో చెప్పబడిన సత్యం వెలుగులోనికి వచ్చింది. శాస్త్ర గౌరవం పునరుద్ధరించబడిందని సుప్రసిద్ధ ఆధ్యాత్మిక తత్వవేత్త శ్రీ నాన్నగారు (వి.ఎ.యల్.యన్.రాజు) తెలియచేశారు.

వెంప గ్రామంలో ఆధ్యాత్మిక సంఘం వారు ఏర్పాటుచేసిన శ్రీ రమణ సత్సంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మృత్యువు యొక్క తలంపు లేని వాడు మహర్షులవుతారని తెలియజేశారు. మహర్షులు పూజనీయులు, జ్ఞాన స్వరూపులు ప్రేమమయులు అని బోధించారు. ప్రేమ అనగా, అందరినే మహర్షుల్లా మారటలు చిరకాలం, కలకాలం స్మరణీయములని శ్రీ నాన్నగారు పేర్కొన్నారు.

ఆధ్యాత్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కె. భీమరాజు స్వాగతం చెప్పారు. (నవా)

కొవ్వూరు మండల పెన్షనర్ల సంఘం

కొవ్వూరు, మార్చి 9 : ప్రభుత్వ ఉద్యోగులు పదవీవిరమణ చేసినవెంటనే పెన్షనర్లకోసం యిబ్బంది పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయుటకు కొవ్వూరు మండల రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషను స్థాపించినట్లు శ్రీ బి. శేషయ్య తెలిపారు. వీరు ఇటీవల యిచ్చిన సమావేశమైనారు.

ఈ సంఘానికి అధ్యక్షులుగా శ్రీ టి. శేషయ్య, కార్యదర్శిగా శ్రీ వి. అప్పారావు, కోశాధికారిగా శ్రీ ఎస్.వి.ఎస్.ఎస్. మూర్తి ఎన్నుకోబడ్డారు. (నవా)

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 9 భవనాలు

కాకినాడ, మార్చి 9 : గంధేపల్లి, గన్నవరం, అంబాజీపేట, ఆత్రేయపురం, సీతానగరం, పశివేటిపల్లి, వార్డులకు ఎవరూ నామినేషన్ వేయలేదని. పెరవలి మండలం ఎన్నికల అధికారి శ్రీ కె. కృష్ణమూర్తి చెప్పారు. (నవా)

కళాశాల వార్షికోత్సవం

జోగిపేట, మార్చి 9 : మెదక్ జిల్లా జోగిపేటలోని నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల "డ్రీ" సంబర్యంగా స్థానిక జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రభ తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్ శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ, కుంఠితదీక్షతో విద్యనాడి, నాయకత్వం వహించాలని అన్నారు. ఘర్షణలకు, తరతర ఆందోళన కార్యక్రమాలకు తావులివ్వకుండా అధ్యాయంగా ప్రేమగా నాయకత్వం వహించడమే నిజమైనదనంటూ ఈ విద్యార్థులలో రాజకీయాలపైపు వెళ్ళకుండా రాత్రనక పగలనక దాగా చదివి దేశానికే పన్నె తీసుకురావాలని కోరారు.

ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మా గాంధి జవహర్‌లాల్ నెహ్రూ వారి అడుగుజాడల్లోనే విద్యార్థులు నడుచుకోవాలని విద్యారంగాన రాష్ట్రవ్యాప్తంగా గాక దేశవ్యాప్తంగా ముందంజగా పయనించి దేశానికి సేవచేయాలని విద్యార్థులకు శ్రీ వెంకటేశ్వరరావు సూచించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.ఎమ్. శర్మ మాట్లాడుతూ, ఈ కళాశాలను స్థాపించి, అభివృద్ధికి కృషిచేసిన పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రభుత్వం స్వాధీనమై సాధించిన ప్రగతిని సమావేశం దృష్టికి తెస్తూ, ఈ కళాశాలలో లెక్చరర్లపోస్టుల భర్తీని చేయాలని, సిబ్బందికి, విద్యార్థినీ విద్యార్థులకు సరిపోను వర్క్‌షాప్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

స్థానిక సర్పంచ్ శ్రీ డి. గాలయ్య, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. శివచందర్, తదితర స్థానిక పురప్రముఖులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తదనంతరం జాతీయసేవా పథకం క్రింద శ్రమదానం చేసిన, వివిధ అంశాలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, విద్యారంగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతి ప్రదానం శ్రీయుతులు పొత్తూరి వెంకటేశ్వరరావు, డి. గాలయ్య, వి. శివచందర్, ఎస్.ఎమ్. శర్మ చేశారు. (రం)

న్యాయ సహాయం

కరీంనగర్, మార్చి 9 : న్యాయసహాయం కోరే పేదవాడు జిల్లాఉచిత న్యాయ సహాయ సంఘ సంఘముఖకు దరఖాస్తు చేసుకొనవలసిందిగా లీగల్ ఎయిడ్ కింద మువ్వయివేలరూపాయల బడ్జెట్ ఉన్నట్లు జిల్లా సెషన్స్‌జడ్జి జిల్లా ఉచిత న్యాయ సహాయ సంఘసంఘ చైర్మన్ శ్రీ వి. విరంగరాజు తెలియచేస్తారు.

గత గురువారమునాడు జరిగిన న్యాయ సంఘ సమావేశంలో న్యాయ సహాయం కోసం దరఖాస్తు పెట్టుకున్న పదిమందిని పరిశీలించి నలుగురికి 600 రూపాయలు మంజూరుచేసినట్లు ఆయన తెలిపారు. ఆ నలుగురిలో శ్రీమతి విజయ మనోవర్తి కేసుదర్యాప్తునకు 300రూపాయలు మిగిలిన ముగ్గురికి భూమి తగాదా కేసుల న్యాయవిచారణకు 100రూపాయల చొప్పున మంజూరుచేశారు.

వెట్టిచాకిరి నుండి విముక్తి

ధర్మపురి, మార్చి 9 : జగిత్యాల మండలంలో 11మందికి వెట్టిచాకిరినుండి విముక్తి పొందేందుకు వీలుగా, ఎకరం పొలం, మాల్యవరం గ్రామంలో గల పేదలకు సన్నకారు రైతాంగానికి 13 మందికి 6,000 రూపాయలు విలువగల ఎద్దులు ఇండిని సహాయం చేశామని ధర్మపురి రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎన్. పి. వీరభద్రయ్య తెలిపారు. ఆదివారం దాడిశోట హరిజనులకు తాడిమర్రిమండలములో 28 ఎకరాలసాగుభూమికొనుగోలు చేసి వారికి ఇచ్చే ప్రతిపాదనలు సంపాదించామని ఆయన తెలిపారు.

హీరో రాజేంద్రప్రసాద్, దర్శకుడు శరత్

శరత్ దర్శకత్వంలో "బంధువులొస్తున్నారు జాగ్రత్త!"

అనువాద చిత్రాల చరిత్రలో పరికొత్త చరిత్రసృష్టించిన "మౌనరాగం" చిత్రాన్ని అందించిన సేనా క్రియేషన్స్ వారు దిలీహీరో రాజేంద్రప్రసాద్ కథానాయకుడుగా యువ దర్శకుడు శరత్ దర్శకత్వంలో నిర్మిస్తున్న హాస్యరస భరిత చిత్రం "బంధువు లొస్తున్నారు జాగ్రత్త!" చిత్రం పేరో ప్రారంభం అవుతుంది.

రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ' వీరభద్రరావు, వేణు, కోటశ్రీనివాసరావు నటించే ఈ చిత్రంలో నాయిక ఎవరన్నది యింకానిర్ణయించలేదు. జూన్, జులై, ఆగస్టునెలల్లో జరిగే మూడు షెడ్యూల్సులో నిర్మాణంపూర్తయే ఈ చిత్రానికి కథ: గిరిశ్రీ భగవాన్, మాటలు: సత్యానంద్, సంగీతం: చక్రవర్తి, కెమెరా: ఎన్.సుధాకరరెడ్డి కూర్పు: రమణాజు, నిర్మాత: దంపాని శరత్‌బాబు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం: శరత్.

బి.ఎ. రాజు

శ్యాంప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ చిత్రంలో మానిక్ ఇరాని, చిరంజీవి.

పాండిచ్చేరిలో శ్యాంప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ చిత్రం షూటింగ్

సుప్రీం చిరంజీవి హీరోగా విజయ బాపినీడు దర్శకత్వంలో శ్యాంప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మించే చిత్రం కోసం ఫిబ్రవరి 28, 29 తేదీల్లో పాండిచ్చేరిలో రెండు రోజులపాటు షూటింగ్ జరిపారు.

ఈ షూటింగ్‌లో బొంబాయినుండి ప్రత్యేకంగా వచ్చిన మానిక్ ఇరానితో హీరో చిరంజీవి ముష్టియుద్ధం చేయు దాన్ని బొమ్మయిపాలెం ఎర్రకొండల్లో చిత్రీకరించారు. సైట్ మాస్టర్ రాజా వెరైటీగా కంపోజ్ చేసిన ఈ ముష్టియుద్ధాన్ని లోకేసింగ్ మరింత వెరైటీగా చిత్రీకరించాడు.

చిరంజీవి స్థానంలో చిత్రం పేరును పెట్టాలని చూస్తున్న విజయబాపినీడు ఈ ఒక్క సైట్‌లోనే కాదు చిత్రంలో రీలురీలునా వెరైటీని విశ్వజనులకన్నింటిని చేసే యత్నంలో పట్టుదలగా ఉన్నాడు.

ఈ మధ్య చిత్రీకరించిన ఈ సైట్‌తో ఈ చిత్రం షూటింగ్ దాదాపు పూర్తయినట్లే. ఇంకా రెండు పాటలు, క్లైమాక్స్ దృశ్యాలు మాత్రం మిగిలి ఉంటాయి. వాటిని కూడా మార్చి మాసాంతంలోగా పూర్తిచేసి, ఏప్రిల్ మాసాంతంలో చిత్రాన్ని విడుదల చేస్తారు.

చిరంజీవి సరసన జానుప్రియ నాయికగా నటించే ఈ చిత్రములో మోహన్‌బాబు, సత్యనారాయణ, సూరన్‌ప్రసాద్, ప్రసాద్‌బాబు, పద్మనాభం, కోట శ్రీనివాసరావు, స్నిత, మాయ, నిర్మల మిగిలిన పాత్రధారులు.

సత్యమూర్తి, బాబూరావు, చేబోరి, భువనచంద్ర, రాజ్-కోటి, లోకసింగ్, తార, దిలీప్‌సింగ్, రాజు, రవీంద్రబాబు, నరేష్, చంద్రమోహన్, రమణమూర్తి ఈ చిత్ర సాంకేతిక నిపుణులు. నిర్వహణ: గుత్తా మధుసూదనరావు, నిర్మాత: మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విజయబాపినీడు.

— కె. ఉమామహేశ్వరరావు

నాదెండ్ల ప్రకటన సమంజసంకాదు: శీనయ్య

పాడిపల్లి, మార్చి 9 : ప్రకాశంజిల్లాలో ప్రత్తిరైతులు సామూహిక ఆకలిచావులు, ఆత్మహత్యలు చేసుకుంటూంటే ముఖ్యమంత్రిఎన్టీఆర్ కర్షకపరిషత్‌స్థాపించికర్షక పరిషత్‌కు అధ్యక్షుడు నామినేషన్‌పద్ధతి ద్వారానియమించి ప్రత్తిరైతులు శాంతిపై నిలబడి పరిపాలించదలచాడని శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు.

వీరైతే శ్రీనివాసులురెడ్డి తాను ఒకే పేరికపైకి రాగల అవకాశాలు కలవంటూ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు చేసిన ప్రకటనకు సమాధానమిస్తూ, విశాఖపట్నం పత్రికా విలేఖరులు సమావేశంలో చంద్రబాబును శిమ్మిలించినందుకు నన్ను పార్టీనుండి గెంటివేశారే తప్ప నేను పార్టీనుండి బయటకురాలేదు. నేను స్వతంత్ర అభ్యర్థిగా అసెంబ్లీలో కొనసాగుతున్నాను. నాదెండ్ల లాగా ఒక పార్టీ అధినేతగా నేనులేను. ఏపార్టీకాట్లు మద్దతుఇచ్చిన తీసుకొంటాము. కాని వాళ్ళను పేరికపైకి రానివ్వము. ఏపార్టీకి చెందినవ్యక్తి మావేదిక ఎక్కి ఉపన్యసించరు. నాదెండ్లకు మాకు ఆశయాల్లో లక్ష్యాల్లో సమన్వయము ఉంటే ఉండవచ్చు. అయనది రాజకీయపక్షం. రామారావు అవినీతిపరుడని రోకటిమంటా కొట్టి కూస్తున్నా భాస్కరరావు పల్లెత్తుమాటైన రామారావును గూర్చి వ్యాఖ్యానించలేదు. పైగా ఆయనకిష్టుడు గుంటూరుకుచెందిన కొమ్మినేని శీనయ్య జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికల్లో తెలుగుదేశంఅభ్యర్థి సక్కుత్రి రామయ్యను బలపరిచాడు. శీనయ్య కుమారుడు మునిసిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం తరపున కౌన్సిలర్‌గా పోటీచేసి గెలిచాడు. నాదెండ్లవర్గం ప్రత్యక్షంగానో పరోక్షంగానో యన్.టి.ఆర్.తో లాలూచీపడుతూ ఇదువరకు ఒకే పేరికపైకి వస్తామని విజ్ఞప్తిచేయడం సమంజసం కాదని శీనయ్య తెలిపారు.

ఒకప్రక్క ఆకలిచావులతో ప్రజలు చస్తుంటే తన సొంత డాక్టర్ పత్రిక తెలుగు సమాచారం కొరకు 80 లక్షల ట్యాంకుబండ్‌పై విగ్రహాల ప్రతిష్ఠకు 60కోట్లుభాగ్యవంతులకొరకుడిస్నీలాండ్ (హైదరాబాద్‌లో) ఏర్పాటుకు రు. 160 కోట్లు కేటాయిస్తూ మంత్రిమండలి నిర్ణయించడం శోచనీయమని ఆయన అన్నారు.

కుటుంబనియంత్రణ పాటించనివారికి ఓటుహక్కు ఉండకుండా సంస్కరణలు శేసున్నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖా మాత్యులు డా॥ వెంకటేశ్వరరావు ప్రకటనను ఉటంకిస్తూ, ఎన్నికల సంస్కరణలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికలసంఘం రాజ్యాంగాన్ని సవరించవలసిఉంటుందని, ఓటుహక్కుపై నిర్ణయించే అధికారం రాష్ట్రప్రభుత్వానికి లేదని, నిజంగా ఈ సంస్కరణ గనుకవస్తే మన ముఖ్యమంత్రి 13మంది పిల్లల్ని కన్నందున ఆయనకు ఓటు హక్కు ఉండదని శ్రీనివాసులురెడ్డిఅన్నారు. అనంతరం, జరిగిన బహిరంగసభలో ప్రకాశంజిల్లా శీనయ్యనేత కస్వీనరు విన్నకోట శ్రీనివాసరావు, మాజీ యం.యల్.సి. మాదాసు గంగాధరం, రాష్ట్ర కస్వీనరు డా॥ శ్రీధరరెడ్డి ప్రసంగించిన సభలో పాతపాడు సర్పంచ్ కె. సత్యనారాయణ స్వాగతం పలుకగా, పొనిలి శీనయ్యనేత కస్వీనరు ఛాదర్ భాషా అధ్యక్షతలో సభ విజయవంతమైంది. (నవా)

కమిషనర్ బదిలీ

కరీంనగర్, మార్చి 9: కరీంనగర్ జిల్లా జగిత్యాల మున్సిపల్ కమీషనరుగా పనిచేస్తున్న శ్రీ సి. ప్రేమ్ కుమార్‌రెడ్డిని మెదక్‌జిల్లా సిద్దిపేట మున్సిపల్ కమీషనరుగా బదిలీచేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

శ్రీ సి. ప్రేమ్‌కుమార్ రెడ్డి స్థానంలో జగిత్యాల మున్సిపల్ కమీషనరుగా శ్రీ అహ్మద్ జానుల్లాను నియమిస్తున్నట్లు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

ప్రకాష్ ట్రేడింగ్ కార్మికులకు పని కల్పించాలని వినతి

ఆదోని, మార్చి 9 : ఆదోని ప్రకాష్ ట్రేడింగు కంపెనీ యాజమాన్యం తొలగించిన 14 మంది అయిల్ మిల్‌లకు వెంటనే పని కల్పించాలని, కాంట్రాక్టు పద్ధతి రద్దుచేయాలని, ఫ్యాక్టరీ వెంట నే తెరిపించి కార్మికులకు పని కల్పించాలని, చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని అందరి కార్మికులకు జీతాలుచెల్లించాలని, కాటన్ జిన్నింగు-ప్రెస్సింగు, అయిలు మిల్సు ఎంప్లాయీస్ యూనియన్ (ఐ.యన్.టి.యు) ఆధ్వర్యంలో యూనియన్ సెక్రటరీ నాగరాజు, కేశన్న, రాహుంతనేయులు ఇక్కడ విలేకరులకు తెలిపారు.

తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకోవాలని యూనియన్ డిమాండు చేసినను, యాజమాన్యం మొండి వైఖరి వలనపరిష్కారంకలుగలేదు. లేబర్‌అధికారుల సమక్షంలో వారానికి 3 రోజుల పని కల్పించాలని సూచించినా యాజమాన్యం అంగీకరించి మడుకణం ఉల్లంఘించిందని, నాలుగు నెలల నుండి కార్మికులకు పని కల్పించ నందున ఆర్థికంగా చితికిపోయారని ప్రభుత్వం వెంటనే జోక్యంకలిగించుకొని, ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు పని కల్పించాలని, చట్టం ఉల్లంఘించిన యాజమాన్యంపై చర్య తీసుకోవాలని, సమస్యలు పరిష్కరించక పోతే ముందు ముందు ఉగ్రతరమైన పరిణామాలకు యాజమాన్యం బాధ్యత వహించాల్సివస్తుందని ఆదోని కాటన్ జిన్నింగ్-ప్రెస్సింగ్ అయిల్ మిల్సు ఎంప్లాయీస్ యూనియన్ హెచ్చరించింది. (కం)

పెంచిన పోస్టు, రైలు చార్జీల పట్ల నిరసన

ఆదోని, మార్చి 9 : ఇటీవల కేంద్ర ప్రభుత్వం రైలు, పోస్టు చార్జీలు పెంచడాన్ని నిరిస్తూ యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ.ల సంయుక్త ఆధ్వర్యంలో దాదాపు 60 మంది సైకిలు ర్యాలీ ఈ నెల 1వ తేదీన నిర్వహించడం జరిగింది. పెంచిన చార్జీలను తగ్గించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని పట్టణంలో ఊరేగింపు, ప్రదర్శన నిర్వహించడం జరిగింది. సైకిలుర్యాలీ డి.వై.యఫ్.ఐ. పట్టణ కార్యదర్శి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ పి.యస్. రాధాకృష్ణ, యస్.యఫ్.ఐ పట్టణ కార్యదర్శి శ్రీ బి. యంకన్న నాగరాజు, గోపాలరెడ్డి నాయకత్వం వహించారు.

ప్రదర్శనానంతరం సమావేశంలో యస్. యఫ్. ఐ. కార్యదర్శి శ్రీ బి. యంకన్న సమస్యలను గురించి వివరిస్తూ భవిష్యత్తు ఆందోళనకు సిద్ధంగా వుండాలని కోరారు. (కం)

రంగంపేట పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

జోగిపేట, మార్చి 9 : మెదక్ జిల్లా రంగంపేటలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవము ఘనంగా జరుపుకున్నారు.

కుమార్ ఎన్. కిష్టయ్య ప్రధానోపాధ్యాయులుగా రమేశ్‌బాబు సత్యయ్య, రత్నశ్రీ మొదలగు విద్యార్థులు, విద్యార్థినులు ఉపాధ్యాయులుగా నిర్వహించారు. పి.నర్సింలు జిల్లా విద్యాశాఖాధికారిగా పాఠశాలను పర్యవేక్షించారు. నాటి విశేషలకు ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. నారాయణరెడ్డి బహుమతులు అందజేశారు. (కం)

జ్యోతిశ్శాస్త్ర సలహాలు

ఇ. కొండపాటూరి అరుణకుమార్ - పొన్నూరు

మీకు సాంకేతిక విద్యాభ్యాసం కొనసాగిస్తూంటే, అటంకాలతో, విద్యాభ్యాసం ముగుస్తుంది. జేష్ఠానక్షత్రానుసారం ఏలినాటి శనికి శాంతి చేయడం మంచిది.

* బా.సు.బా. అనంతపురం

తులరాశిరీత్యా 1988,89 అనుకూలంగా ఉంటాయి. కొన్ని ప్రయత్నాలయినా పరిస్తాయి.

* కామేశ్వరి కన్నపాప

ఇంత వరకు కాకపోతే, కుజ-శనులకు తగిన గ్రహశాంతి చేయండి. 1988 జూన్ నుండి 89 లోగా మీవివాహమవుతుంది.

* ఆర్. మహాలక్ష్మమ్మ - హోలంహార్లి

ఇంత వరకు రాకపోతే, శుక్రమహాదశ వచ్చేవరకు ఉద్యోగం కోసం వేచి ఉండాలి.

* హెచ్. యస్. శేషకుమారి - హిందూపురం

శేషి-దశాశేషం వ్రాయలేదు. ఉత్తర పట్టున-కన్యారాశిరీత్యా ఇంత వరకు కాకపోతే 1988 జూన్ నుండి ప్రయత్నిస్తే ఉద్యోగప్రాప్తి.

* వై.పూ. చం.శ - విశాఖపట్నం

ఇంత వరకు కాకపోతేగురుదాసులకు గ్రహశాంతి చేస్తే చంద్ర దశాబుధ, శుక్రాంతరాలలో గృహ నిర్మాణ ప్రాప్తి.

* వి. అప్పారావు - దొమ్మేడ

జాతక గ్రహ స్థితులేకాక, జ్యేష్ఠా నక్షత్రానుసారం ఏలినాటి శని కూడా వున్నది. 1990 మధ్య వరకు శని స్తోత్రం చేయండి శాంతిలభిస్తుంది.

* వి.ఎస్. కృష్ణ - హైదరాబాదు.

మీ నక్షత్రం పూర్వాషాఢ ధనూరాశి రీత్యా మీకు జన్మ శని దోషం వుంది. దీనివల్ల మీ కోరికలునెరవేరవు.

* ఎం. చంద్రశేఖర్ - తిరుపురం

మేష రాశిరీత్యా (భరణి) 1988, 89 అనుకూలంగా ఉంటాయి. మీకు ఏదైనా చేయవచ్చు.

* ఎం. భ్రమరాంబ - కాకినాడ

ఉత్తరాషాఢ 1వ పాదం అయితే, ధనుస్సు. 2వ పాదం నుండి మకరరాశి. మీకు ఏలినాటి శనిదోషం వుంది. శని శాంతి, సుబ్రహ్మణ్య జపం చేసి చూడవచ్చు.

* కె.వి.ఆర్. ప్రసాద్ - కాకినాడ

మూలా నక్షత్రం రీత్యా ఏలినాటి శనికి జపం చేయాల్సింది. ఇంత వరకు రాక పోతే 1988 డిసెంబరులోగా ఉద్యోగ ప్రాప్తి.

* ఎస్.ఎస్. రావు - ఎ. ఎం. టి.

ఇంత వరకు రాకపోతే 1988 జూలై 11 వరకు గురు దశారవ్యంతరంలోగా ఉద్యోగ ప్రాప్తి.

వైద్యుల శ్రీ -తొయ్యేటి భానుమూర్తి

గమనిక : తమకు తెలిసిన జాతక చక్రాలు చేరే కాగితంపైవేసి జననకాలివివరాలు, నక్షత్రం, గ్రహాలు, గ్రహదశాశేషం వ్రాసినవి ప్రశ్నగా కూపను జత చేసి పంపాలి. సమాధానాలు వరుస క్రమంలో ప్రచురించబడుతాయి.

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ ప్రభవనామ సం. ఫాల్గుణమాసము బ. సప్తమి, గురువారం.

1988 వ సం. మార్చి 10 : గురువారం బ. సప్తమి : తె. 4.56 అనూ : రా: 9.19 వర్జ్యం : రా: 2.51 మొదలు 4,26 వరకు

1988 వ సం. మార్చి 11 : శుక్రవారం. బ. అష్టమి. రా: 3.47 జ్యేష్ఠ: రా. 9-01 వర్జ్యం : రా 4.43 మొదలు 6-15 వరకు.

10-3-1988 గురువారం

శక సం. 1909 ఫాల్గుణం-20

మేషం: మీకు వ్యాపారస్తులాభాలిమే. గాయక వర్గానికిచెందినవారా? అనుకూలమే. వ్యాపారం చేస్తారాఅధికలాభం, ఆరోగ్యమందు వృద్ధిగల దినం.

వృషభం: అదాయానికి ఎలాంటి లోటులేదు. వస్తువాహనానుకూలత గల దినం. కృషి యందు మేలున్నది. మీ పలుకుబడి హెచ్చుతుంది.

మిధునం: విద్యా చేత్తల సాహచర్యం, వృత్తియందు అనుకూలం. కృషి యందు రాణింపు, సభా గౌరవం, పత్రికా గౌరవానుకూలతగల దినం.

కర్కాటకం: రాజకీయంగామేలు. ఉత్తముల స్నేహం లభిస్తుంది. నూతన వ్యక్తుల పరియం. ఆరోగ్య రీత్యావృద్ధి.

సింహం: ఉత్తమ ఫలదాయక దినం. ఇంట శుభప్రస్తావనలుంటాయి. అదాయమున్నది. మిత్ర సమాగమం.

కన్య: అదాయమున్నది. శుభవార్తా శ్రవణం. రాజకీయాలందు మేలు. ఇంట శుభం జరిగే అవకాశమున్నది, గ్రహిందాలి.

తుల: అనుకూలదినం. సమయానికి డబ్బు అందుతుంది. వృత్తియందు వికాసమున్నది. సభా గౌరవమున్నది. రాజకీయంగా మేలున్నది.

వృశ్చికం: అధిక కోపంతో ఒకటి రెండు పనులు చెడిపోవచ్చు. అప్పులో అనవసర గొడవలురావచ్చు. నూతన మిత్రులు చేరటం, ఆరోగ్య మందు వృద్ధి.

ధనుస్సు: రాజకీయాలందు అనుకూలం. బంధు మిత్ర సమాగమం. శుభకార్యానుకూలం. విద్యా విషయంగా పెంపు చెప్పదగిన సమయం.

మకరం: ఉత్తమఫలదాయకదినం. రాజకీయంగా అనుకూలం. వృత్తియందు రాణింపు, కృషి యందు అనుకూలం, పత్రికా ప్రశంసలు.

కుంభం: అదాయము న్నది, వ్యాపారానుకూలతయున్నది. ప్రసిద్ధ వ్యక్తులతో సమాగమమున్నది. శుభకార్యాలోచనలున్నాయి.

మీనం: రాజకీయంగా మేలైనదినం. ఉద్యోగ రీత్యా అనుకూలం. నటులగాయకులకు నవకాశం. ఆరోగ్యాభివృద్ధి.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

తల్లాప్రగడ మృతికి సంతాపం

నిడదవోలు, మార్చి 10 : ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, గాంధేయవాది శ్రీ తల్లాప్రగడ ప్రకాశరాయుడు మరణమునకు మండల స్వాతంత్ర్య సంఘం కన్వీనరు శ్రీ షేక్ నాగూరు, జర్నలిస్టు శ్రీ యింపల్లి నారాయణమూర్తి తీవ్ర సంతాపం తెలిపారు.

వారి పెద్దకుమారుడు శ్రీ సుందరరావుకు, తదితర కుటుంబసభ్యులకు తమ సానుభూతి తెలిపారు.

దాగల్లు ఆనందనికేతన్ ఆశ్

నవ వనితా పక్ష పత్రిక కలువబాల తప్పక చదవండి

అడ్వాన్స్‌డ్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఎలక్ట్రానిక్స్ & ప్రాసెస్ ఇన్‌స్ట్రుమెంటేషన్

రామాంతపూర్, ఉప్పల్‌రోడ్, హైద్రాబాద్-500013 (ఆం.ప్ర)

అడ్మిషన్ నోటీసు

1988 ఏప్రిల్ నుండి జూన్ 88 వరకు గల కాలంలో ప్రారంభం కానున్న ఈ దిగువ తెల్పిన స్వల్పకాలిక కోర్సులలో ప్రవేశమునకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

1) రేడియో టెక్నీషియన్ : (కాల పరిమితి 4-4-88 నుండి 29-4-88 వరకు) ప్రవేశ అర్హతలు/అవసరమైనవి-ఐటిఐ ఆర్&టివి/ఎలక్ట్రానిక్స్, మెకానిక్ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ నందు డిప్లమా.

2) సిసిఆర్ ఆపరేషన్&మెయింటెనెన్స్ (కాలపరిమితి 2-5-88 నుండి 6-5-88 వరకు) – ప్రవేశ అర్హతలు/అవసరమైనవి-ఐటిఐ ఆర్&టివిలో పాటు టివి రిసీవర్ల నందు 3 యేండ్ల అనుభవం లేదా ఏడవ - ఇనిమిది క్లాసులు లేదా ఎలక్ట్రానిక్స్ & కమ్యూ/రేడియో ఇంజనీరింగ్ నందు డిప్లమా/డిప్లొమా.

3) కలర్ టి.వి. రిసీవర్ల మెయింటెనెన్స్ & సర్వీసింగ్ : (కాల పరిమితి 6-6-88 నుండి 1-7-88 వరకు) ప్రవేశ అర్హతలు/అవసరమైనవి. ఐ.టి.ఐ. ఆర్&టివితో పాటు టివి రిసీవర్ల నందు 3 యేండ్ల అనుభవం లేదా ఏడవ-ఎనిమిది క్లాసులు లేదా ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/రేడియో ఇంజనీరింగ్ నందు డిప్లమా/ గ్రేడ్‌తోపాటు టివి సర్వీసింగ్ నందు 1సం. అనుభవం.

4) పవర్ ఎలక్ట్రానిక్స్ (కాలపరిమితి 4-4-88 నుండి 29-4-88 ప్రవేశ అర్హత/అవసరమైనవి-ఎలక్ట్రానిక్స్ లేదా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ నందు డిప్లమా లేదా తత్సమానమైనది.

5) డిజిటల్ ఎలక్ట్రానిక్స్ (కాలపరిమితి 11.4.88 నుండి 6.5.88 వరకు ప్రవేశ అర్హతలు/అవసరమైనవి. క్రమ సం. 4నందు తెలియచేసిన అర్హతలు దీనికి కూడా వర్తించును.

6) మైక్రోప్రోసెసర్లు (కాలపరిమితి 9-5-88 నుండి 20-5 88) ప్రవేశ అర్హతలు/అవసరమైనవి-ఎలక్ట్రానిక్స్ లేదా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ నందు డిప్లమా లేదా తత్సమానమైన దానితో పాటు డిజిటల్ టెక్నిక్స్ మరియు కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌నందు పరిజ్ఞానం.

7) బిజినెస్ డేటా ప్రోసెసింగ్ : (కాల పరిమితి 13-6-88 నుండి 8-7-88 (ప్రవేశ అర్హత/కావాల్సినవి: ఇంజనీరింగ్ నందు డిప్లమా లేదా పట్టభద్రుడై (అర్థిక శాస్త్రం/లెక్కలు)వుండాలి.

8) ఎలక్ట్రానిక్ టెస్ట్ ఎక్విప్‌మెంట్స్ నిర్వహణ & సర్వీసింగ్ : (కాల పరిమితి 27-6-88 నుండి 22-7-88) ఐ.టి.ఐ ఎలక్ట్రానిక్స్‌లో పాటు 3 యేండ్ల అనుభవం లేదా ఎలక్ట్రానిక్స్ నందు డిప్లమా లేదా తత్సమానమైన దానితోపాటు 3 యేండ్ల అనుభవం లేదా ఎలక్ట్రానిక్స్‌నందు డిప్లమా లేదా తత్సమానమైనది.

9) డాక్టర్లకు కార్డియాక్ ఎక్విప్‌మెంటు అప్లికేషన్ & మెయింటెనెన్స్ : (కాల పరిమితి 4.4.88 నుండి 15.4.88) ప్రవేశ పరీక్ష/అవసరమైనది. ఎం.బి.బి.ఎస్.

10) ఇనిజి టెక్నీషియన్లకు కార్డియాక్ ఎక్విప్‌మెంట్ అప్లికేషన్ & నిర్వహణ (కాల పరిమితి 18-4-88 నుండి 29-4-88) ప్రవేశపరీక్ష/కావాల్సినవి. కార్డియాక్ ఎక్విప్‌మెంట్‌తో పనిచేస్తూ ప్రతిపాదింపబడిన ఎన్ఎస్ఎస్ అభ్యర్థి

11) X-రే సామగ్రి అప్లికేషన్ & మెయింటెనెన్స్ : (కాల పరిమితి 9.5.88 నుండి 20-5-88) ప్రవేశ అర్హత/కావాల్సినవి-Xరే ఎక్విప్‌మెంట్‌యొక్క పరస్పరాలు మరియు సర్వీసింగ్‌నందు నిమగ్నమైవుండి, కనీసం 2 ఏండ్లు అనుభవంగల్గి స్కూలు హైదరాబాదు ఉత్తీర్ణులైవుండి ప్రతిపాదింపబడిన అభ్యర్థి లేదా బి.ఎస్.సి (సి&ఎమ్) లేదా ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్ నందు డిప్లమా.

12) డాక్టర్ల అనుపత్రి పరికరాల నిర్వహణ : (కాల పరిమితి 6-6.88 నుండి 17-6-88 వరకు) ప్రవేశ అర్హత/కావాల్సినది-ఎం.బి.బి.ఎస్.

13) ప్రాసెస్ ఇన్‌స్ట్రుమెంటేషన్ మరియు కంట్రోలు – (కాల పరిమితి 4-4-88 నుండి 13.5-88 వరకు) ప్రవేశ అర్హత/కావాల్సినది. ఐటిఐ ఇన్‌స్ట్రుమెంటు మెకానిక్/ఇంజనీరింగ్‌నందు డిప్లమా లేదా బిఎస్‌సి(సి&ఎం)

దరఖాస్తులు తెల్లని కాగితంపై ఈ దిగువ ప్రొఫార్మాలో వ్రాత పూర్వకంగా గాని లేదా టైప్‌చేసిగాని పర్సనల్ అసిస్టెంట్ కాపీలు జత పర్చి డైరెక్టర్ అడ్వాన్స్‌డ్ ట్రయినింగ్, ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎలక్ట్రానిక్స్ & ప్రాసెస్ ఇన్‌స్ట్రుమెంటేషన్, రామాంతపూర్, హైదరాబాదు-500013 (ఆం.ప్ర.)కు కందుకు గాంధంచిన కోర్సు ప్రారంభమునకు కనీసం 4 వారాలకు ముందుగా చేరునట్లు పంపవలెను.

APPLICATION FOR ADMISSION
TO THE COURSE.....

From :..... To :.....

1) Name in Full (Block letters) 2) Father's/Husband's Name 3) Address in full (Blockletters) 4) Date of Birth 5) Whether SC/ST 6) Academic & Technical qualifications (commencing with Metriculation or Equivalent

Exams Passed	University Board	Year	Class/ Division	Percentage of Marks	Main Subjects

7) Practical Experience :
Firm/Dipartment period Designation Nature of work

8) Whether hostel accomodation is required : Yes/No.
Place : .....
Date : Signature of candidate

సాధారణ సమాచారము :

9 ఎ) ట్యూషన్ ఫీజు :
i) ప్రైవేటు అభ్యర్థులు — నెలకు రూ. 30/ లేదా అందులోని కొంతభాగం.
ii) చిన్నతరహా పరిశ్రమలచే ప్రతిపాదింపబడిన వారికి — నెలకు రూ. 30/లేదా అందులోని కొంతభాగం.
iii) భారీ మరియు మధ్యతరహా పరిశ్రమలు (ప్రభుత్వ మరియు ప్రయివేటు) ప్రతిపాదింపబడిన వారికి:- — నెలకు రూ. 100/లేదా అందులోని కొంతభాగం.
vi) ప్రభుత్వ కాలంచే ప్రతిపాదింపబడిన వారికి — ఉచితము లేదు.

